తీన్మార్
నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
పత్రిక రంగంలో మరో సంచలనం, వినూత్న రీతిలో వెలుబడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న
తీన్మార్ తెలుగు దిన పత్రిక
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాలలో పని చేయుటకు
జిల్లా బ్యూరో చీఫ్ లు, జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు,
జిల్లా క్రైమ్ రిపోర్టలు, నియోజకవర్గ ఇంచార్జీలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించగలరు
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత,
కొత్త వారికి అవకాశం ఇవ్వబడును.
ఈ క్రింది నెంబర్ల ను ఫోన్ ద్వారా లేదా వాట్సప్ ద్వారా సంప్రదించగలరు
9177108128, 9966847463

teenmaardesk@gmail.com

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## ఆధార్ కార్డు అప్‌డేట్ గడువు పొడిగింపు

ఈ ఏడాది జూన్ 14 వరకు అవకాశం

అప్డేట్ పొడిగింపు ప్రకటనను విడుదల చేసిన యూఐడీఏఐ

AADHAAR 2లో..

ములుగు | సంపుటి : 02 | సంచిక : 328 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 13 మార్చి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.



## ఉద్యోగ ప్రకటనతో కోచింగ్ సెంటర్లకు

# డిమాండ్

### అప్పుడే ఉద్యోగాల కోసం యువత కుస్తీ

### ఖాళీల ఆధారంగా యువత ప్రయత్నాలు




తీన్మార్ బ్యూరో, మార్చి 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ నియామకాలు చేపట్టడంతో మళ్లీ కోచింగ్ సెంటర్ల వద్ద హడావిడి మొదలయ్యింది. డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షలకు షెడ్యూల్ విడుదల కావడంతో వీరిలో చాలా మందికి ఉపాధి దక్కే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉద్యోగాల నియామకానికి నోటిఫికేషన్‌లు వేయాలని నిరుద్యోగ యువతి, యువకులు కోరుతున్న వేళ కాంగ్రెస్ ప్రభుత్వం మెగా డిఎస్సీ ప్రకటించింది. అలాగే గ్రూప్ పరీక్షలు చేపట్టింది. ఈ నేపథ్యంలో నిరుద్యోగ యువత సర్కారు కొలువుల కోసం ఇప్పటి నుంచే కుస్తీ పడుతున్నారు. గ్రంథాలయాలు నిరుద్యోగ యువతతో నిండిపోతున్నాయి. మరికొందరు కోచింగ్ సెంటర్ల బాట

మిగతా 2 లో

## కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం

### పలు అంశాలపై కీలక నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర కేబినెట్



హైదరాబాద్, మార్చి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కేబినెట్ భేటీలో మంగళవారం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త రేషన్ కార్డుల జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. అంతేకాకుండా 2008 DSC అభ్యర్థులకు ఉద్యోగాలపై కసరత్తుకు నిర్ణయం, 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు

మిగతా 2 లో

## కొత్తగా 10 వందేభారత్ రైళ్ళు ప్రారంభించిన ప్రధాని మోదీ



### ఇందులో 6కొత్తవి, 4 మార్గాల పొడగింపు

న్యూ ఢిల్లీ, మార్చి 12 (తీన్మార్ న్యూస్): కొత్త రైళ్లను ప్రారంభించడమే కాకుండా, నాలుగు వందే భారత్ రైళ్ల పొడిగింపును కూడా ప్రధాని మోదీ మంగళవారం జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన మంత్రి మంగళవారం గుజరాత్‌లో పర్యటించనున్నారు. అహ్మదాబాద్,

మిగతా 2 లో

## రాముడి పేరుతో ఓట్లను అడుగుతాం

రాముడు వారసుడు నరేంద్ర మోదీనే..

అయోధ్య రాముడు బీజేపీ కార్యకర్తలకు మాత్రమే దేవుడు

బీజేపీ భారీ బహిరంగ సభలో బండి సంజయ్ సంచలన వాఖ్యలు

బీజేపీ ప్రధాని అభ్యర్థి మోదీ.. కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి ఎవరు..?



హైదరాబాద్, మార్చి 12 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల్లో రాముడి పేరుతో కచ్చితంగా తాము ఓట్లను అడుగుతామని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్

మిగతా 2 లో

## లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి

# గుణపాఠం చెప్పాలి

### రైతులని కోరుతున్న మాజీ సీఎం కెసిఆర్

**బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు మంగళవారం కరీంనరగర్‌లో నిర్వహించిన కదనభేరి బహిరంగసభలో మాట్లాడారు. దిశదశ లేకుండా అన్నమో రామచంద్రా అని అలమటిస్తున్న తెలంగాణ కోసం హైదరాబాద్‌లోని జల దృశ్యం నుంచి ఆనాడు పిడికెడు మందితో జైతెలంగాణ అని బయలుదేరానని చెప్పారు.**



తీన్మార్ బ్యూరో, మార్చి 12 (తీన్మార్ న్యూస్): బ్రహ్మాండమైన చైతన్యవంతమైన ప్రజలు ఉన్న జిల్లా కరీంనగర్ జిల్లా ఇది పోరాటాల గడ్డ. ఇక్కడి నుంచే తెలంగాణ ఉద్యమం ప్రారంభించాలని భావించా, ఇదే ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ నుంచి మే 17న తెలంగాణ ఉద్యమం కోసం నమ్మివస్తే ఆనాడు తెలంగాణ జెండాను ఆకాశమంత ఎత్తుకు ఎత్తిన గడ్డ ఈ కరీంనగర్ గడ్డ, ఆనాడు ఎంపి పదవి విసిరికొట్టి రారా నాకొడకా అంటూ కాంగ్రెస్కు వార్నింగ్ ఇచ్చాను. ఉద్యమాన్ని ఉధృతం చేశాను, మొన్న మీరు మోసపోయి కాంగ్రెస్ ను గెలిపించారు. ఆరు చందమామలను చూపెట్టాడు. రైతు బంధు అడిగితే చెప్పుతో కొడతా అంటున్నాడు ఓ మంత్రి. రైతుల చెప్పులు బందోబస్తుగా ఉన్నాయి. ముఖ్యమంత్రి స్థాయి లేకుండా రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నాడు. మేము మాట్లాడితే రేపు ఈ సమయం వరకు తిడుతా. ఉద్యమ సమయంలో మాట్లాడిన నేను అంతే తప్ప ఒక్కనాడు

మిగతా 2 లో



## మరో సారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన ప్రభుత్వం

ప్రొ. కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ పేర్లను ఖరారు చేసిన కేబినెట్

.. వివరాలు 2లో



## అశోక్ ప్రాణాలకు ప్రమాదం జరిగితే సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత

నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలి

డా. ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

.. వివరాలు 2లో

## సుప్రీం కోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సీఏఏ అమలు

ప్రమాదకర ఎత్తుగడ ఇందులో ఇమిడి ఉందని ఆగ్రహం వ్యక్తం

సీఏఏను విమర్శించిన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



తీన్మార్ బ్యూరో, మార్చి 12 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కమిషనర్ రాజీనామా, ఎలక్టోరల్ బాండ్ చెంప పెట్టు లాంటి సుప్రీం కోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ)ను అమలు చేసేందుకు మోదీ

మిగతా 2 లో

## మహాలక్ష్మి స్వశక్తి' మహిళా కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి



తీన్మార్ బ్యూరో, మార్చి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 గ్యారెంటీలను అమల్లోకి తీసుకువస్తుంది. రేవంత్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తోంది. మహిళలు అన్నిరంగాల్లో నిలదొక్కుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి చేయూత ఇస్తున్నారు. ఇందులో భాగంగా మహాలక్ష్మి స్వశక్తి మహిళా కార్యక్రమాన్ని రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో మంగళవారం ప్రారంభించారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలను సీఎం ప్రకటించారు.

## కొత్త రేషన్ కార్డుల జారీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం



**మొదటి పేజీ తరువాయి**

రూ.22,500 కోట్ల మంజూరు ఆమోదం, బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాలకు కొత్త కార్పొరేషన్లు, ఔటర్ రింగ్ రోడ్ చుట్టూ మహిళా రైతుబజార్ల ఏర్పాటుకు నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా కూడా రేషన్ కార్డుల ఊసెత్తక పోవడంతో ఇబ్బంది పడుతున్న అర్హులకు ఈ వార్త కాస్త ఉపశమనం ఇవ్వనుందని పలువురు భావిస్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారంటీ పథకాలను రేషన్ కార్డు ఉన్నవారికే ఇస్తామని చెప్పడంతో కార్డులు లేని వాళ్లు ఆ పథకాలను అందుకోలేక పోతున్నారు. ఈ క్రమంలోనే కొత్త రేషన్ కార్డులపై ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని ఇప్పటికే పలుమార్లు డిమాండ్ చేశారు. తాజాగా మంగళవారం నిర్వహించిన కేబినెట్ భేటీలో కొత్త రేషన్ కార్డుల జారీకి కేబినెట్ ఆమోదం తెలపడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తగా 10 వందేభారత్ రైళ్ళు ప్రారంభించిన ప్రధాని మోదీ

**మొదటి పేజీ తరువాయి**


ముంబై సెంట్రల్ మధ్య రైలుతో సహా 10 కొత్త వందే భారత్ రైళ్లను ఫ్లాగ్ ఆఫ్ చేస్తారు. ఇది దేశంలో రైల్వే మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీకి పెద్ద ఊపునిస్తుంది. మంగళవారం ప్రారంభించిన 10 కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో మొత్తం సంఖ్య 50కి పెరుగుతుంది. ఈ రైళ్లు దేశవ్యాప్తంగా 45 మార్గాలను కవర్ చేస్తుంటాయి. ప్రస్తుతం, భారతీయ రైల్వేలు దాదాపు 41 వందే భారత్ ఎక్స్‌ప్రెస్ సేవలను నడుపుతున్నాయి. బ్రాడ్ గేజ్ (%దీ+%) విద్యుద్దీకరణ నెట్‌వర్క్‌లతో రాష్ట్రాలను కలుపుతూ 24 రాష్ట్రాలు మరియు 256 జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. కొత్తగా ప్రారంభించిన 10 రైళ్లు ఢిల్లీ-కత్రా, ఢిల్లీ-వారణాసి, ముంబై - అహ్మదాబాద్, మైసూరు - చెన్నై, కాసరగోడ్ - తిరువనంతపురం , ఇప్పుడు విశాఖపట్నం - సికింద్రాబాద్ సహా ఆరు రూట్లలో రెండు వందే భారత్‌లు ఉంటాయి. ఈ రైళ్లు ప్రారంభించిన వెంటనే పట్టాలెక్కేస్తాయి. 2023 డిసెంబరులో ప్రధాని ఆరు అదనపు వందే భారత్ రైళ్లను ప్రారంభించారు. ఈ రైళ్లు కత్రా నుండి న్యూఢిల్లీకి అనుసంధానించే రెండవ రైలును కలిగి ఉన్నాయి. ఇతర వందే భారత్ మార్గాలలో అమృత్‌సర్ నుండి ఢిల్లీ, కోయంబత్తూరు నుండి బెంగళూరు, మంగళూరు నుండి మడ్‌గావ్, జల్నా నుండి ముంబై, అయోధ్య నుండి ఢిల్లీకి నడుస్తున్నాయి.

**10 వందే భారత్ రైళ్లు - కొత్త మార్గాలు**

అహ్మదాబాద్ - ముంబై సెంట్రల్,
సికింద్రాబాద్ - విశాఖపట్నం,
మైసూరు- డా. MGR సెంట్రల్ (చెన్నై), పాట్నా - లక్నో,
కొత్త జల్పైగురి - పాట్నా,
పూరి - విశాఖపట్నం,
లక్నో - డెహ్రాడూన్,
కలబురగి - సర్ ఎం విశ్వేశ్వరయ్య టెర్మినల్ బెంగళూరు,
రాంచీ-వారణాసి,
ఖజురహో - ఢిల్లీ (నిజాముద్దీన్)

ఇవి కాకుండా, నాలుగు వందే భారత్ రైళ్ల పొడిగింపును కూడా ప్రధాని మోదీ మంగళవారం జెండా ఊపి ప్రారంభించనున్నారు.
అహ్మదాబాద్ - జామ్‌నగర్ వందే భారత్ ద్వారక వరకు పొడిగించబడుతోంది. అజ్మీర్ - ఢిల్లీ సరాయ్ రోహిల్లా వందే భారత్ చండీగఢ్ వరకు పొడిగించబడుతోంది. గోరఖ్‌పూర్ - లక్నో వందే భారత్ ప్రయాగ్‌రాజ్ వరకు పొడిగించబడుతోంది.
తిరువనంతపురం - కాసర్‌గోడ్ వందే భారత్‌ను మంగళూరు వరకు పొడిగిస్తున్నారు.

## రాజస్థాన్ లో కుప్పకూలిన తేజస్ విమానం



తీన్మార్ డెస్క్, మార్చి 12 (తీన్మార్ న్యూస్): రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో భారత వైమానిక దళానికి చెందిన విమానం కూలింది. జైసల్మేర్‌లోని లక్ష్మీ చంద్ సన్వాల్ కాలనీలికి సమీపంలో ఓ స్టూడెంట్ హాస్టల్ గ్రౌండ్‌లో ఆ విమాన శకలాలు పడ్డాయి. దీంతో ఆ ప్రదేశంలో ఆ శకలాల నుంచి భారీస్థాయిలో మంటలు వ్యాపించాయి. ఈ ఘటన మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో జరిగింది. ఈ కూలిన విమానం భారతీయ వైమానిక దళానికి చెందిన లైట్ కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ తేజస్ అని సమాచారం. శిక్షణ జరుగుతున్న సమయంలో ఈ విమానం కూలింది. ఈ ఘటనలో పైలట్‌కి ఎలాంటి గాయాలు కాలేదు. సురక్షితంగా బయటపడ్డారు. ఇక ఈ ఘటనపై వైమానికదళం విచారణకు ఆదేశించింది. కాగా, 23 ఏళ్ల తర్వాత స్వదేశీ జెట్ విమానం కూలిపోవడం ఇదే తొలిసారి. 2001లో ఒకసారి కూలిపోయింది. తేలికపాటి యుద్ధ విమానం అయిన తేజస్ 2016లో భారత వైమానిక దళంలోకి ప్రవేశించింది.

# ఉద్యోగ ప్రకటనతో కోచింగ్ సెంటర్లకు డిమాండ్

**మొదటి పేజీ తరువాయి**

పడుతున్నారు. ఉపాధి కోసం వేల మంది యువత ఎదురు చూస్తోంది. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ఉద్యోగుల భర్తీ నోటిఫికేషన్ వెలువడక పోవడంతో ఉపాధి కోసం జిల్లాల్లో వేల మంది యువతి, యువకులు ఎదురుచూస్తున్నారు. బీఈడీ, డీఎడ్ చేసిన అభ్యర్థులకు యేటా రెండు సార్లు టెట్ నిర్వహించాలి. కానీ కొన్నేళ్లుగా అది జరగడం లేదు. దీంతో ఉపాధ్యాయ వృత్తి కోర్సు చేసిన అభ్యర్థులు చాలా మంది ప్రైవేట్ పాఠశాలలో చదువులు చెప్పే
అవకాశాన్ని కోల్పోయారు. పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉద్యోగాలు కోల్పోయారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి ప్రకటన చేయడంతో జిల్లాలో నిరుద్యోగులు అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. జిల్లాలో



శాఖల వారీగా ఎన్ని ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్న పోస్టులను సైతం ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో జిల్లాలోని నిరుద్యోగ యువతలో ఆశలు చిగురి స్తున్నాయి. ఇవేకాకుండా మరికొన్ని శాఖల్లోనూ వందల సంఖ్యలో పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యా, వైద్యశాఖలతో పాటు పోలీసుశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగాల నియామకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయో పరిమితిని కూడా పెంచుతూ ప్రకటించడంతో నిరుద్యోగుల్లో మరింత ఆశలను రేకెత్తిస్తోంది. ఇవే కాకుండా మరికొన్ని పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా విద్యాశాఖలో ఎక్కువగా పోస్టులు ఖాళీగా ఉన్నట్లు అధికారుల నివేదికలో తేలింది. మరో 21 ప్రభుత్వ శాఖల్లో వెయ్యికి పైగా ఉద్యోగ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయా శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

## మరో సారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటించిన ప్రభుత్వం

తెలంగాణ బ్యూరో, మార్చి 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం మంగళవారం కీలక నిర్ణయం తీసుకుంది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రొఫెసర్ కోదండరామ్, జర్నలిస్ట్ అమీర్ అలీఖాన్ పేర్లను కేబినెట్ మరోసారి ఖరారు చేసింది. హైకోర్టు ఆదేశాలతో ఈ ఇద్దరి పేర్లను రాష్ట్ర ప్రభుత్వం మరోసారి గవర్నర్ తమిళిసైకి పంపనుంది. ఇదిలా ఉంటే తాజాగా గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకాలపై రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాకిచ్చిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమితులైన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణల నియామకాన్ని రద్దు చేసే అధికారం గవర్నర్‌కు లేదని హైకోర్టు పేర్కొంది. దానిని తిరిగి కేబినెట్‌కు పంపాలని, అలా తిరస్కరించకూడదని అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్సీల నియామకం మళ్లీ చేపట్టాలని హైకోర్టు తీర్పు చెప్పింది. దీంతో మరోసారి కేబినెట్‌లో ప్రభుత్వం ప్రతిపాదించిన ఎమ్మెల్సీల పేర్లను గవర్నర్‌కు పంపనున్నారు. గతంలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీ ఖాన్ నియామకాలను గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ ఆమోదించారు. వారిద్దరిని గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించడంతో తమిళిసై ఈ నిర్ణయం తీసుకున్నారు. టీజేఎస్ పార్టీ అధినేత కోదండరాం 2018 తెలంగాణ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన విషయం తెలిసిందే. 2023 ఎన్నికల్లో పోటీ చేయకుండా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు.

## లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కి గుణపాఠం చెప్పాలి



**మొదటి పేజీ తరువాయి**

కూడా రేవంత్ రెడ్డి లాగా మాట్లాడలేదు. లంకె బిందెల కోసం వచ్చాను అని నేను ఏనాడైన అన్నమా.. మాతో పోటీ పడేలా పాలన చెయ్, కానీ చేరుతాం, బొంద పెడతాం అంటావా. అహోరాత్రులు కష్టపడి ఆలోచన చేసి 2014 నుంచి 19 వరకు ఇంటింటికి మంచి నీళ్ళు ఇచ్చాను. మిషన్ భగీరథ నడిపే తెలివి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా.. రెప్ప పాటు కూడా కరెంట్ కూడా పోకుండా ఇచ్చాను. మేము అమలు చేసిన పథకాలు సక్కగా అమలు చేసే దమ్ము లేదా.. కాంగ్రెస్‌కు పార్లమెంట్ ఎన్నికల్లో కర్రు కాల్చి వాత పెట్టాలి. లేదంటే పథకాలు అడిగితే నిజంగానే చెప్పుతో కొడతారు అని కేసీఆర్ అన్నారు. కరోనా వచ్చి బాధ పెట్టినా, ఖజానాలో డబ్బు లేకున్నా రైతుబంధు ఇచ్చినా. ఈ చవట దద్దమ్మలు మాత్రం ఇవ్వలేకపోతున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఎంత బలంగా గులాబీ జెండా ఎగిరితే అంత బలంగా మేము అభివృద్ధిపై పోరాడుతాం. చట్టం ప్రకారం జిల్లాకో నవోదయ ఇవ్వాల్సి ఉన్నా ఒక్క నవోదయ పాఠశాల ఇవ్వని బీజేపీకి ఎందుకు ఓటెయ్యాలి.. ఐదు రూపాయల పని చేయని బండి సంజయ్ కి ఎందుకు ఓటెయ్యాలి.. బండి సంజయ్‌కి, వినోద్‌కి మధ్య అసలు పోలిక ఉందా.. అని మండిపడ్డారు.

**దయచేసి ఆలోచన చేయాలి**

తెలంగాణాలో వ్యవసాయ స్థిరీకరణ చేయాలని ఆలోచించాం. చరణ్ సింగ్ లాంటి రైతుబిడ్డలు కూడా పెట్టని పథకాలు మనం రైతుల కోసం పెట్టుకున్నాం. ఈ విషయాలన్నీ కరీంనగర్ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి. అసమర్థ కాంగ్రెస్ నాయకుల పాలనలో బోనస్ బోగస్ గా మారిపోయింది. మేడిగడ్డలో చిన్న కాంపోనెంట్ లో ఏదో జరిగితే దాన్ని రాద్ధాంతం చేస్తున్నారు.రెండు పిల్లర్లు కుంగితే భారతే మునిగిపోతున్నట్టు బొబ్బలు పెడుతున్నారు. నా కళ్ల ముందే నీళ్లు లేక, కరెంట్ లేక రైతులు పొలాలకు నిప్పు పెడుతున్నారు, పశువులను మేపుతున్నారు. గ్రామాల్లో మీరంతా చర్చ పెట్టాలి. బీఆర్ఎస్ తెలంగాణా గళం, దళం, బలం అని కేసీఆర్ తెలిపారు.

## రాష్ట్రంలో కరువు పరిస్థితులపై కేబినెట్ సమీక్ష చేయడం లేదు

### కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయి : ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి



సూర్యపేట, మార్చి 12 (తీన్మార్ న్యూస్): అధికారంలోకి వచ్చిన స్వల్ప కాలంలో తీవ్ర ప్రజా వ్యతిరేకత మూటగట్టుకున్న ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని చెప్పారు. రాష్ట్రంలో కరువు పరిస్థితులపై కేబినెట్ ఎందుకు సమీక్ష చేయడం లేదని ప్రశ్నించారు. రైతాంగాన్ని గాలికి వదిలేసి వ్యాపారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి సీఎం రేవంత్ రెడ్డి డబ్బు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. తక్షణమే రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి ఆయా జిల్లాల్లో మంత్రులు కరువు మీద సమీక్ష చేయాలని సూచించారు. కర్ణాటక సీఎం, ఉపముఖ్యమంత్రితో మాట్లాడి ఆల్మట్టి నుంచి పది టీఎంసీలు నీరు విడుదల చేయించాలని జగదీష్ రెడ్డి కోరారు.

## అశోక్ ప్రాణాలకు ప్రమాదం జరిగితే సీఎం రేవంత్ రెడ్డిదే బాధ్యత

హైదరాబాద్, మార్చి 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరతూ ఆమరణ నిరాహారదీక్ష చేస్తున్న నిరుద్యోగ నేత అశోక్ ప్రాణాలకు ప్రమాదం జరిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. పోలీసు నిర్భంధంలో మూడు రోజులుగా చైతన్యపురిలోని తన నివాసంలో ఆమరణ నిరాహారదీక్షకు సంఘీభావం తెలిపారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగులు తమ డిమాండ్లను నెరవేర్చాలని నిరసన తెలిపితే ప్రభుత్వం నిర్భంధం విధిస్తుందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం కారణంగానే గురుకులల్లో 3,000 పోస్టులు ఖాళీగా మిగిలిపోయాయన్నారు. గురుకుల ఉద్యోగాల భర్తీలో రిలింక్విష్మెంట్ విధానాన్ని పాటిస్తే ఖాళీలు మిగిలేవి కావన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గురుకుల ఉద్యోగాలను అవరోహన క్రమంలో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు తీరని అన్యాయం చేస్తున్న జీవో నెం.46 ను తక్షణమే రద్దుచేయాలన్నారు. గ్రూప్-1,2,3 పోస్టులను ప్రస్తుతం ఉన్న ఖాళీలకు అనుగుణంగా పెంచి, నిరుద్యోగులకు న్యాయం చేయాలన్నారు. టెట్ నిర్వహించిన తర్వాతే, డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల డిమాండ్లు సాధనకోసం బీఎస్పీ నిరుద్యోగుల గొంతుకై ప్రశ్నిస్తుందని తెలిపారు. నిరుద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించని యెడల బీఎస్పీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## రాముడి పేరుతో ఓట్లను అడుగుతాం

**మొదటి పేజీ తరువాయి**

సంచలన వ్యాఖ్యలు చేశారు. అయోధ్య రాముడు బీజేపీ కార్యకర్తలకు మాత్రమే దేవుడు అని చెప్పారు. రాముడు వారసుడు నరేంద్ర మోదీనే అని తెలిపారు. బీజేపీ ప్రధాని అభ్యర్థి మోదీ అని కాంగ్రెస్ ప్రధాని అభ్యర్థి ఎవరు అని నిలదీశారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన బీజేపీ భారీ బహిరంగ సభలో బండి సంజయ్ ప్రసంగించారు. 20రోజుల తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు చుక్కలు చూపిస్తారని అన్నారు. బీజేపీకి ఇవ్వాల్సిన అధికారాన్ని కాంగ్రెస్‌కు ఇచ్చామని ప్రజలు బాధ పడుతున్నారని వివరించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ క్యాడర్‌కు బీజేపీ వ్యతిరేకం కాదని ఆపార్టీ నేతలకు మాత్రమే తాము వ్యతిరేకమని చెప్పారు. ఆరు గ్యారంటీల అమలుపై ప్రభుత్వానికి క్లారిటీ లేదని అన్నారు. అందరికీ రూ.500కే గ్యాస్‌తో పాటు ప్రతి మహిళకు రూ. 2,500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజవర్గానికి వంద ఇళ్లను కూడా ప్రభుత్వం ఇచ్చే పరిస్థితి లేదని చెప్పారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనన్న కాంగ్రెస్ ప్రచారాన్ని ఎంపీ ఎన్నికల్లో ప్రజలు నమ్మరని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయటానికి బీఆర్ఎస్‌కు అభ్యర్థులు లేరని అన్నారు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారన్నారు. రెండు నెలల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిని తీసుకువస్తుందని తెలిపారు. అయోధ్య రాముడు కోసం బలిదానాలు చేసింది బీజేపీ కార్యకర్తలు మాత్రమేనని చెప్పారు. అయోధ్య కోసం చావడానికి సిద్ధపడింది బీజేపీ కార్యకర్తలు మాత్రమేనని వివరించారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఎందుకు బలిదానాలు చేయలేదు అని బండి సంజయ్ ప్రశ్నించారు.

## సుప్రీం కోర్టు తీర్పు నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే సీఏఏ అమలు

ప్రభుత్వం అకస్మాత్తుగా నోటిఫికేషన్ జారీ చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు విమర్శించారు. సీఏఏకు వ్యతిరేకంగా గతంలోనే దేశ వ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమయ్యాయని, మైనారిటీలను దేశ ప్రధాన స్రవంతి నుంచి వేరు చేసి, ద్వితీయ శ్రేణులుగా మార్చే ప్రమాదకర ఎత్తుగడ ఇందులో ఇమిడి ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే సీఏఏను ఉపసంహరిచుకోవాలని కూనంనేని డిమాండ్ చేశారు. అలాగే ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ రాజీనామా, ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం బైటపడితే బీజేపీ బండారం బైటపడుతుందనే భయంతోనే సిఎఎను అకస్మాత్తుగా తెరైకి తెచ్చారని విమర్శించారు.

## ఆధార్ కార్డు అప్‌డేట్ గడువు పొడిగింపు

తీన్మార్ డెస్క్, మార్చి 12 (తీన్మార్ న్యూస్): ఆధార్ కార్డు అప్‌డేట్‌ను మరోసారి యూఐడీఏఐ పొడిగించింది. ఈ నెల 14తో ముగియనున్న ఈ గడువును పొడిగించింది. ఈ ఏడాది జూన్ 14వ తేదీ వరకు ఫ్రీగా ఆధార్ కార్డును అప్డేట్ చేసుకోవచ్చిన తెలిపింది. మై ఆధార్ పోర్టల్‌లో ఈ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఎవరైనా ఆధార్ కార్డులో మార్పులు చేసుకోవాల్సి ఉంటే ఈ యాప్ ద్వారా ఫ్రీగా మార్చుకోవచ్చుని తెలిపింది. ఆధార్ కేంద్రాల్లో రూ.50ల ఫీజు చెల్లించాల్సి ఉంటుందని సూచించింది. ఆధార్ కార్డు తీసుకున్న ప్రతి పదేళ్లు గడిచిన తర్వాత ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకోవాలని సూచించింది. దీని ద్వారా సంబంధిత వ్యక్తుల డేటా అక్యురేటర్ గా ఉంటాయని అభిప్రాయపడింద. ఈ గడువు లోపు ప్రతి ఒక్కరూ అప్ డేట్ చేసుకోవాలని సూచించింది. అప్డేట్ విషయంలై ఏమైనా సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 1947ను సంప్రదించాలని సూచించింది.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఎంఎన్‌సిలకు యుద్ధం సెగ!

ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చిందంట ఇదేనేమో! ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే ప్రస్తుతం మధ్య ప్రాచ్యంలో హమాస్‌కు ఇజ్రాయెల్‌కు మధ్య యుద్ధం జరుగుతున్న విషయం తెలిసిందే. దీంతో ముస్లిం దేశాలన్నీ కలిసి పాశ్చాత్య దేశాల వస్తువులను కొనుగోలు చేయరాదని నిర్ణయించాయి. దీని ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అతిపెద్ద బహుళ జాతి సంస్థలపై పడింది. అమ్మకాలు భారీగా తగ్గిపోయాయి. దీంతో పలు దేశాల్లో ఉద్యోగాల్లో కోత విధించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది అక్టోబర్ 7వ తేదీన హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై దాడి చేసి సుమారు 1,200 మందిని చంపి.. 250 మందిని కిడ్నాప్ చేసి తమ వెంట తీసుకువెళ్లిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య యుద్ధం తీవ్ర స్థాయిలో జరుగుతోంది. ఇజ్రాయెల్ గాజాను నేల మట్టం చేసింది. సుమారు 30 వేల కంటే ఎక్కువే మంది చనిపోయారు. వారిలో మహిళలు, పిల్లలే ఎక్కువగా ఉన్నారు. అలాగే లక్షలాది మంది గాయపడ్డారు. ప్రస్తుతం వారికి వైద్య సదుపాయాలు లేవు. తినడానికి తిండి లేదు. ఉండటానికి ఇళ్లు లేకుండా ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన గుడారాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. ఇవన్నీ ముస్లిం దేశాలకు ఆగ్రహం తెప్పిస్తాయనడంలో ఎవరికి ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. దీంతో ముస్లిం దేశాలు ఎక్కువగా ఉండే ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియా ప్రజలు పాశ్చాత్య దేశాల వస్తువులను బాయ్‌కాట్ చేయాలని పిలుపు ఇచ్చారు. దీంతో బహుళ జాతి కంపెనీల అమ్మకాలు గణనీయంగా పడిపోయాయి. బాయ్‌కాట్ ఎంఎన్‌సి పిలుపుఇవ్వడంతో స్టార్‌బక్స్, మెక్‌డొనాల్డ్ యూనీలీవర్ వ్యాపారం ఆగ్నేయాసియా, పశ్చిమ ఆసియాలో బాగా పడిపోయాయి. పశ్చిమాసియా, ఉత్తర ఆఫ్రికాకు చెందిన ఫ్రాంచైజీ ఆపరేటర్ అమ్మకాలు తగ్గడంతో సిబ్బందిని తగ్గించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. గాజా వార్ ప్రభావం తమ సేల్స్‌పై కనిపిస్తోందని వివరించారు. కేవలం స్టార్‌బక్స్ మాత్రమే కాదు. మెక్‌డొనాల్డ్ యూనీలీవర్‌ల అమ్మకాలు కూడా బాగా తగ్గిపోయాయి. గాజాలో ప్రజలు తీవ్ర ఇబ్బందులుపడ్డం చూసిన తర్వాత ముస్లిం దేశాలు పాశ్చాత్య దేశాల ఉత్పత్తుల కొనుగోలు చేయరాదని నిర్ణయించాయి. దీంతో పాశ్చాత్య దేశాలకు చెందిన దిగ్గజ కంపెనీలు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతున్నాయి. ఉదాహరణకు స్టార్‌బక్స్, మెక్‌డొనాల్డ్ యూనీలీవర్ అమ్మకాలు పశ్చిమాసియాతో పాటు ఇతర ఇస్లామిక్ దేశాలతో పాటు ఆగ్నేయాసియాలో అమ్మకాలు బాగా తగ్గిపోయాయి. ఈ దేశాల్లోని ప్రజలు అతి పెద్ద కంపెనీల ఉత్పత్తుల కొనుగోళ్లను నిలిపి వేశారు. దీంతో కంపెనీలు కూడా పెద్ద ఎత్తున లే ఆఫ్‌లు ప్రకటించేశాయి. ఉదాహరణకు కువైట్‌కు చెందిన అల్‌షయా గ్రూపును తీసుకుంటే దేశంలోని తమ స్టోర్‌లలో పెద్ద ఎత్తున లే ఆఫ్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని కంపెనీ సిఇఒ సిఎన్ఎన్‌కు చెప్పారు. గాజాలో పరిస్థితులు దారుణంగా తయారైన తర్వాత ఈ పరిస్థితి మొదలైంది అన్నారు. వాస్తవానికి గత మంగళవారం నాడు రాయిటర్స్ వార్తా సంస్థ అల్‌షయా గ్రూపు కంపనీ స్టార్‌బక్స్ బ్రాండ్ ఫ్రాంచైజీ తమ సంస్థ నుంచి సుమారు 2,000 మంది సిబ్బందిని తొలగిస్తున్నట్లు ప్రకటించింది. అయితే అల్‌షయా గ్రూపు మాత్రం ఈ సంఖ్యను నిర్ధారించలేదు. కాగా ఈ కంపెనీలో సుమారు 50 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. కనీసం 4% మంది ఉద్యోగులపై వేటు పడే అవకాశం ఉందని కంపెనీ వర్గాలే చెబుతున్నాయి. ఇక స్టార్‌బక్స్‌ను తీసుకుంటే మధ్యప్రాచ్యంతో పాటు ఉత్తర ఆఫ్రికాలోని 11 దేశాల్లో సుమారు 1,900 స్టోర్‌లు నిర్వహిస్తోంది. సుమారు 19 వేల మంది ఈ స్టోర్‌లలో పని చేస్తున్నారు. అయితే ఈ ఏడాది జనవరిలో స్టార్‌బక్స్ వార్షిక అమ్మకాల అంచనాను గణనీయంగా తగ్గించుకుంది. ఎందుకంటే పశ్చిమాసి యాలో గాజా- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలైనప్పటి నుంచి సేల్స్ అంచనాను కుదించాయి. అంతేకాకుండా 2023- 24 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసంకంలో మార్కెట్ అంచనాలను కూడా చేరుకోలేకపోయింది. సియాటెల్ ప్రధాన కార్యాలయంగా పని చేస్తున్న ఈ కాఫీ చెయిన్ దిగ్గజం గత కొంత కాలం నుంచి తాము ఇజ్రాయెల్‌కు అనుకూలం కాదని పెద్ద ఎత్తున ప్రకటనలు గుప్పిస్తున్నా పెద్దగా ప్రయోజనం లేకుండా పోయింది. తమ వెబ్‌సైట్‌లో ఎఫ్ఎక్యూ సెక్షన్‌లో తమ కంపెనీకి టెల్ అవీవ్‌తో ఎలాంటి సంబంధాలు లేవని.. అక్కడి ప్రభుత్వానికి తమ మద్దతు లేదని కూడా వివరణ ఇచ్చుకుంది. అయినా అమ్మకాలు మాత్రం పుంజుకోవడం లేదు కదా మరింత తగ్గుముఖం పడుతున్నాయి. ఈ సెగ కేవలం స్టాక్‌బక్స్‌కు మాత్రమే కాదు. ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు మెక్‌డొనాల్డ్ యూనీలీవర్‌కు కూడా తాకింది. యూనీలీవర్ బ్రాండ్‌లు అయిన డోవ్, సన్‌సిల్క్, రెక్సోనా అమ్మకాలు కూడా గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. యూనీలీవర్ ఆగ్నేయాసియా అమ్మకాలు ఇండోనేషియాలో రెండంకెల్లో తగ్గాయని కంపెనీ ఈ నెల 8వ తేదీన ఎర్నింగ్ కాల్స్‌లో వెల్లడించింది. ఇండోనేషియాలో నాలుగో త్రైమాసికంలో అమ్మకాలు డబుల్ డిజిట్‌లో తగ్గుముఖం పడతాయని బహుళ జాతి కంపెనీలు ఆందోళన చెందుతున్నాయి.అలాగే మెక్ డొనాల్డ్ కంపెనీ సిఈఓ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మధ్యప్రాచ్య దేశంలో పాటు ఇతర ముస్లిం దేశాలు ఉదాహరణ మలేషియా, ఇండోనేషియాలో అమ్మకాలు తగ్గాయని మెక్ డొనాల్డ్ సిఈఓ క్రిస్ కెంప్‌జినికి తెలిపారు. గాజా, ఇజ్రాయెల్ యుద్ధం జరిగినంత కాలంలో పరిస్థితులు మెరుగుపడే అవకాశాల్లేవని మెక్‌డొనాల్డ్ సిఇఒ భావిస్తున్నారు. ప్రస్తుతం గాజాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీని ప్రభావం తమ బ్రాండ్‌లపై కనిపిస్తోందన్నారు. ఇదే ప్రభావం స్టాక్‌బక్స్‌పై పడింది. మలేషియాలోని స్టార్ బక్స్ ప్రాంచైజీ ఆపరేటర్ బెర్జాయా ఫుడ్‌బెర్హాడ్ 2022 డిసెంబర్‌తో పోల్చుకుంటే 2023 డిసెంబర్‌తో ముగిసి త్రైమాసికంలో తమ అమ్మకాలు 38.3 శాతం తగ్గాయని చెప్పారు.

# మేఘున్న అభయ హస్తం ద్వారా రూ.5000/- రూపాయలు ఆర్థిక సాయం

## - అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి12 (తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణ కేంద్రంలో 22వ వార్డునందు సుక్కయ్య గౌడ్ మరణించడంతో విషయం తెలుసుకున్న 22వ వార్డు కౌన్సిలర్ చీర్ల సత్యం ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి మరణించిన కుటుంబానికి రూ.5000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ కౌన్సిలర్స్ వెంకటేశ్వర్లు, లక్ష్మీ, రవి యాదవ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ, సూరి, శ్రీనివాసులు, పి వెంకటేష్, సింగోటం నాయుడు, తిరుపతయ్య మరియు పార్టీ నాయకులు అందరు కలిసి మరణించిన మైబు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



శ్రీ రంగాపురం, మార్చి12(తీన్మార్ న్యూస్): తాటిపాముల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై ఘనంగా స్వయంపరిపాలన దినోత్సవం నిర్వహించారు. మొత్తం 33 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ధరణి కుమార్ ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించగా, హారిక మండల విద్యాధికారిగా వ్యవహరించి ప్రతి తరగతి గదిని సందర్శించి ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. నేటి ఉపాధ్యాయులు ఆకర్షణీయమైన బోధనోపకరనాలతో ఆకట్టుకునేలా వినూత్న బోధన గావించారు. కార్యక్రమ అనంతరం అత్యుత్తమ బోధన అందించిన మరియు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన అందరి ఉపాధ్యాయులకు బహుమతులు అందించారు. తదనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రాంగణాన్ని హోరెత్తించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రయ్య, ముఖ్య అతిథులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాములు యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ వాసుదేవ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కురుమన్న, గ్రామ మాజీ సర్పంచ్ సత్యనారాయణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లస్వామి, మద్దిలేటి, ఉషన్, పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, రేణుక, మాధవి లత, రాజు, రవి, శ్రీరంగాపుర్ మండల సముదాయ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు బాలంజనేయులు, సాయి, స్వీపర్ బాలస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వృధాగా పడి ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్టించాలని ఎమ్మెల్యేకు వినతి

## - వాల్మీకులను విస్మరించిన నిరంజన్ రెడ్డి
## - అందుకే ఓటమిపాలు
## - పాలమూరు ఉమ్మడి జిల్లా వాల్మీకి సంఘం కన్వీనర్ దేవన్న నాయుడు



పెబ్బేరు, మార్చి 12(తీన్మార్ న్యూస్): గతంలో వాల్మీకి మహర్షి విగ్రహాన్ని కేడిఆర్ నగర్ లోని ఏనుగులబొంద పార్కులో ఏర్పాటు చేసుకుంటే అప్పటి మంత్రి నిరంజన్ రెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ పోలీస్ బలగంతో విగ్రహాన్ని తొలగించి మున్సిపాలిటీ కార్యాలయంలో పడవేసినారు. అహంకార పూరిత వ్యవహారాలకు పూనుకొని బీసీ సామాజిక వర్గాలను అణిచివేయాలని కుట్ర కుతంత్రాలతో నియంతల వ్యవహరించిన నిరంజన్ రెడ్డికి వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయాలని ఎన్నోసార్లు వాల్మీకులు వినతి పత్రం అందజేశారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తరుణంలో వాల్మీకుల ఓట్ల కొరకు మళ్లీ మహర్షి విగ్రహం గుర్తుకొచ్చి వివేకానంద చౌరస్తాలో వాల్మీకి విగ్రహం అని వాల్మీకిల మోసపూరిత భూమి పూజ చేశారు మాజీ మంత్రి బీసీల ఆగ్రహానికి గురై గుణపాఠం చెప్పారు.

**వాల్మీకి విగ్రహ ఏర్పాటుకు ఎమ్మెల్యేకు వినతి**

వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో వృధాగా పడి ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహాన్ని వివేకానంద చౌరస్తాలో ఏర్పాటు చేయాలని కోరుతూ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం శాసనసభ్యులు మెగారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మెఘ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం తానే దగ్గరుండి స్వయంగా వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ప్రతిష్ట చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అలాగే ఏదైతే వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ ఉందో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ రిజర్వేషన్ కు కట్టుబడి ఉందని అన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం సీనియర్ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు బోయ మురళి వాల్మీకి సంఘం ఉమ్మడి పాలమూరు జిల్లా కన్వీనర్ మరియు కాంగ్రెస్ నాయకులు మండ్ల దేవన్న నాయుడు, వాల్మీకి సంఘం జిల్లా నాయకులు, నల్లబోతుల రవి నాయుడు, వెంకటేష్ నాయుడు, ఎద్దుల రవి నాయుడు, వాల్మీకి సంఘం పట్టణ కార్యదర్శి మండ్ల రాఘవేంద్ర, సింగోటం నాయుడు, విష్ణు నాయుడు, గణేష్, రవి, వాల్మీకి నాయకులు తదితరులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నేరేడుచర్ల వనిత క్లబ్ నూతన కార్యవర్గం


## - వనిత క్లబ్ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీ ప్రసన్న
## - ప్రధాన కార్యదర్శిబీ చెరుకు కవిత





నేరేడుచర్ల, మార్చ్ 12(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల వాసవి వనిత క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. వనిత క్లబ్ అధ్యక్షురాలుగా గెల్లీ లక్ష్మీప్రసన్న, ప్రధాన కార్యదర్శిగా చెరుకు కవిత, కోశాధికారిగా గరిణెజ్యోతి లు ఎన్నికైనట్లు వాసవి క్లబ్ వైస్ గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన పిఎస్ %ఎ%టి లు మాట్లాడుతూ వనిత క్లబ్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సేవలందించడానికి కృషి చేస్తామని తమ ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వనిత క్లబ్ కు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గరిణె అరుణ, జిల్లా అధికారులు రాచకొండ శ్రీనివాసరావు, కందిబండ వాసంతి, జోన్ చైర్మన్లు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతలతో పాటు స్థానిక వాసవి వనిత క్లబ్బుల సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# డిండి మండల జర్నలిస్ట్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



దేవరకొండ, మార్చి 12(తీన్మార్ న్యూస్): డిండి మండల టి యు డబ్ల్యూ యు జే (ఐ జే యు) ఇంచార్జ్ గాదె గిరిధర్ రావు, శేఖర్ రెడ్డి (అనుదిన వార్త)సమక్షంలో డిండి మండల జర్నలిస్ట్ మిత్రులు స్థానిక ఐబీ గెస్ట్ హౌస్ లో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ముఖ్యఅతిథి గిరిధర్ రావు కమిటీ పాలకవర్గాన్ని ప్రకటించారు.

కమిటీ అధ్యక్షులుగా అవుట మల్లేష్ (వి3 న్యూస్), ఉపాధ్యక్షులుగా జటావత్ గణపతి (తీన్మార్ న్యూస్), బల్మూరి సాయి బాబా (అక్షర విజేత), ప్రధాన కార్యదర్శి బల్మూరి ఆంజనేయులు (వెలుగు వి6 న్యూస్), కార్యదర్శులుగా కాసుల ఐలేష్ చారి (జన సముద్రం), ముడి లింగమయ్య (తెలంగాణ వాణి), కోశాధికారి మూడవత్ పర్వతాలు (ముద్ర న్యూస్), సలహాదారులుగా చిర్ర వెంకటరెడ్డి (ఆంధ్రజ్యోతి), ముడి శ్రీను (నవభారత్), కార్యవర్గ సభ్యులుగా ఇమ్మడి చెన్నయ్య (ఇదే నిజం), పాతులవత్ రవి (మాభూమి), ఎండి ఖయ్యూం (దిశ), మహేష్ (ప్రజా సాక్షి), హుస్సేన్ (ప్రజా గొంతుక), జంతుక లింగమయ్య (ఆదాబ్ హైదరాబాద్), ఎం సతీష్ (తెలంగాణ వార్త), మరియు సయ్యద్ పాష భాయ్ (జనసముద్రం), తదితరులు పాల్గొన్నారు.

# సంగం బండ రిజర్వాయర్ ముంపు గ్రామాల్లో పర్యటన





## - హాజరైన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 12(తీన్మార్ న్యూస్): నారాయణ పేట జిల్లా, మక్తల్ నియోజకవర్గం, సంగంబండ ప్రాజెక్టు ముంపు గ్రామాలైన నేరెడ్ గమ్, ఉజ్జేల్లి,ప్రాంతంలో పర్యటిస్తూ ప్రజల కష్టసుఖాలను, అడిగి తెలుసుకుంటున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఈ కార్యక్రమంలో బికేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ లక్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనంద్ గౌడ్, రాజప్ప గౌడ్, గోపాల్ రెడ్డి, మౌలాలి, నాగప్ప, శివరాం రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవి కుమార్, నేరేడ్గం, ఉజ్జేల్లి గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య కార సంఘం డైరెక్టర్ నియామక పత్రాలు అందజేత



నారాయణ్ పేట జిల్లా ప్రతినిధి, మార్చి 12(తీన్మార్ న్యూస్): నారాయణపేట జిల్లా మత్స్య సహకార సొసైటీ ఎన్నికలలో 9 తారీఖున గెలుపొందిన 11 మంది డైరెక్టర్లకు నియామక పత్రాలు ఇచ్చి జిల్లా ప్రెసిడెంట్ కాంతు కుమార్. వైస్ ప్రెసిడెంట్ నర్సిములు నాయుడులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్ కోళ్ల వెంకటేష్, ఎన్నికల అధికారి మరియు ఏడి రాణా ప్రతాప్ పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకి ప్యాడ్లు పెన్నులు అందజేత



దేవరకద్ర ప్రతినిధి, మార్చి 12(తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉ్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యం గత కొన్ని సంవత్సరాలుగా వివిధ రకాల సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా మండలంలోనీ వనపర్తి జిల్లా, కొత్తకోట మండలం సంకిరెడ్డి పల్లి ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు పరీక్ష రాసేందుకు తెలంగాణ ఉద్యమకారుడు టీజీ మహేష్ ముదిరాజ్ సొంత ఖర్చులతో ప్యాడ్లు, పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, ఉపాధ్యాయ బృందం, మోటివేషనల్ స్పీకర్ మోహన్, సాక నరేష్, రవి యాదవ్, దాసరి సాయి, చారి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి ఎమ్మెల్యే మెగారెడ్డి ఆర్థిక సహాయం



పెబ్బేరు, మార్చి 12(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలం, పరిధిలోని శాగా పుర్ గ్రామానికి చెందిన సంద ఎల్లమ్మ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు కావలి గోవింద్,(న్యాయవాది) తిరుపతయ్య, రామకృష్ణ, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి కాంగ్రెస్ నాయకులు సందా ఎల్లమ్మ కుటుంబానికి సంతాపం తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి మృతిరాలి కుటుంబానికి రూ.5000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకలి బలరాం, తెలుగు సాయిలు, బలరాం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ వితరణ

పెబ్బేరు, మార్చి 12(తీన్మార్ న్యూస్): పెబ్బేరు పట్టణ కేంద్రంలో టిఎస్ మోడల్ స్కూల్లో ఆఫ్రోజ్ యువసేన ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు 100 పరీక్షల ప్యాడ్స్ లను ముఖ్య అతిథిగా విచ్చేయసిన రజినీ సాయి చంద్ మరియు ఎంఐఎం మండల అధ్యక్షుడు ఎం.డి ఆఫ్రోజ్ చేతులు మీదుగా అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి పట్టుదల ముఖ్యం ప్రయత్నమే విజయానికి తొలిమెట్టు పరీక్షల్లో విజయం సాధించి తల్లిదండ్రులకు పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చు కోవటమే కాకుండా తోటి చిన్నారులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఆఫ్రోజ్, ఉప అధ్యక్షుడు జకీర్, జాయింట్ సెక్రటరీ అమెర్, ఆఫ్రోజ్ యువసేన నాయకులు సమీర్, జయరాజ్ సలాం, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాయిస్ ఫాతిమా, పిఈటి కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కామ్రేడ్ విక్రమ్ స్ఫూర్తితో పేద ప్రజల సమస్యల పై పోరాడుదాం

**– వాస పల్లయ్య సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ కన్వీనర్**



నేరేడుచర్ల, మార్చి 12(తీన్మార్ న్యూస్): కామ్రేడ్ విక్రమ్ 31వ వర్ధంతి సందర్భంగా ఈరోజు నేరేడుచర్ల మండల కేంద్రంలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్)మాస్ లైన్ హుజూర్ నగర్ డివిజన్ కన్వీనర్ కామ్రేడ్ వాస పల్లయ్య మాట్లాడుతూ పీడిత తాడిత ప్రజల పక్షాన కామ్రేడ్ విక్రమ్ అన్న అనేక పోరాటాలు నిర్వహించారు. భూమి భుక్తి విముక్తి పోరాటాల ద్వారానే సమసమాజం సాధ్యమని నమ్మి, అందుకోసం అజ్ఞాత జీవితం కూడా గడిపి ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు. పేద ప్రజల పక్షాన పోరాడుతున్న సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ విక్రమన్న (మందడి సత్తిరెడ్డి)నీ అతివాద పీపుల్స్ వార్ పార్టీ హత్య చేశారన్నారు. కామ్రేడ్ విక్రమ్ అన్న ఆశయాలను ముందుకు తీసుకుపోవడం అంటే పేద ప్రజల సమస్యలపై పోరాటాలు చేయడమే అన్నారు. అందుకే విక్రమన్న స్ఫూర్తితో పేదలకు కూడు గూడు గుడ్డ అందించే వరకు ఈ ప్రభుత్వాలపై పోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు హుస్సేన్, పివైఎల్ జిల్లా నాయకులు వాస కర్ణాకర్, పిఓడబ్ల్యు నియోజకవర్గ కన్వీనర్ సత్తెమ్మ, మరియమ్మ, మల్లీశ్వరి, మాలాంబి, లక్ష్మి, పావని, కావ్య, బుచ్చమ్మ, ఫాతిమా, సయ్యద్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల, మార్చి 12(తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండలం, కందులవారిగూడెం గ్రామం ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం లో భాగంగా మంగళవారం రోజున పిల్లలు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందమల్ల వెంకన్న మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం లో విద్యార్థులు తమను తాము పరిపాలించుకొని జ్ఞానం మరియు సాధనలో కలిగే ఉండేలా ప్రతి అంశం పట్ల అవగాహన పెంచుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు మలిగిరెడ్డి అలివేలు అంగన్వాడి ఉపాధ్యాయురాలు రాపోలు బంగారమ్మ మరియు విద్యార్థినీ



విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గొర్రెల కాపరి కసరబోయిన స్వామి కుటుంబాన్ని ఆదుకోవాలి

**– జీఎంపీస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ**



తుర్కపల్లి, మార్చి 12(తీన్మార్ న్యూస్): కుక్కల దాడిలో 40 గొర్రెలు చనిపోయిన కసరబోయిన స్వామి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం(జీఎంపీస్ ) జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రోజున తుర్కపల్లి మండల కేంద్రంలో కసరబోయిన స్వామికి చెందిన 40 గొర్రెలను తెల్లవారుజామున వీధి కుక్కలు వేటాడి చంపినా విషయాన్ని తెలుసుకున్న జిఎంపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జీఎంపీస్ జిల్లా అధ్యక్షులు దయ్యాల నరసింహ మాట్లాడుతూ తుర్కపల్లి మండల కేంద్రంలో వీధి కుక్కల దాడిలో 40 గొర్రె పిల్లలు చనిపోవడం చాలా బాధాకరమని దీనివలన సుమారు మూడు లక్షల వరకు కసరబోయిన స్వామి కుటుంబానికి నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రోజు రోజుకు విధి కుక్కల దాడిలో గొర్రెలుచనిపోతున్నాయని, మరోవైపు చిన్న పిల్లల పైన దాడులు చేస్తూన్నాయని అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదని వాటిని నివారించడంలో తగు చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విధి కుక్కలని నివారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్,స్థానిక వార్డ్ మెంబర్ కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం, జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు కసరబోయిన చంద్రయ్య, జిఎంపిఎస్ మండల కార్యదర్శి పిడుగు బాబు, పసుల సత్యనారాయణ, పిడుగు కిష్టయ్య, బింగి బాలయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మహిళల ఆత్మీయ సమ్మేళనం

**– తరలిన మెప్మా ప్రతినిధులు**

**– కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి**



జవహర్ నగర్, మార్చి 12(తీన్మార్ న్యూస్): మహిళలు స్వశక్తి ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి అన్నారు. మహిళా స్వయం సంఘాల ప్రతినిధులతో సీఎం రేవంత్రెడ్డి పరేడ్ మైదాన్లో నిర్వహించనున్న ఆత్మీయ సమ్మెళనానికి కార్యక్రమానికి మంగళవారం కార్పొరేషన్లోని మహిళా సంఘం సభ్యులు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కమిషనర్ తాజ్మోహన్రెడ్డి హాజరై బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల ప్రతినిధులు, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మసీద్ ఎ మునీర్ లో రంజాన్ మొదటి ఇఫ్తార్ విందు

తుర్కపల్లి, మార్చి 12(తీన్మార్ న్యూస్): ముస్లింలు ఎంతగానో పవిత్ర మాసంగా పిలువబడే రంజాన్ మాసపు మొదటి ఇఫ్తార్ విందును ఈరోజు తుర్కపల్లి మండల కేంద్రంలో గల మజీద్ ఎ మునిర్ మసీద్ లో రంజాన్ నెల మాసపు మొదటి ఇఫ్తార్ విందును పండ్లు మరియు ఖజూర్ తో ఇఫ్తార్ విరమణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మసీదు మొలిసాబ్ సాకీబ్ ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ముస్లిం ఇతర ముస్లింలతో సోదర భావంతో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సదర్ మొహమ్మద్ బురానుద్దీన్, మస్తాన్, జహంగీర్, యూసఫ్, ఉస్మాన్, బురాన్ షేక్, సలీం, నజీర్, తదితరులు పాల్గొన్నారు.



# మోసకారి జర్నలిస్టు సంఘాల నాయకుల మాటలు నమ్మి మరో సారి మోసపోకండి

**– వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, మార్చి 12(తీన్మార్ న్యూస్): మోసకారి జర్నలిస్టు సంఘాల నాయకులను నమ్మి మరో సారి మోసపోవద్దని వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు అంబటి స్వామి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలో ని యాదవ సంఘం భవనంలో వనపర్తి జిల్లా ప్రెస్ క్లబ్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని ఏళ్ళ తర్వాత వనపర్తి జిల్లా ప్రేస్ క్లబ్ కమిటీ ఏర్పాటు కావడం సంతోషదాయకమన్నారు. వనపర్తి లో ఉన్న మూడు జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రెస్ క్లబ్ ను మరుగున పడేశారన్నారు. యూనియన్ల ముసుగులో బరితెగించి తోటి విలేకర్లకు తీరని అన్యాయం చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టు సంఘాల కు అతీతంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పడుతే తమ పెత్తనం, ఆదిత్యం కొల్పోవాల్సి వస్తుందని కుట్ర ధోరణి తో వ్యవహరించారని ఆయన చెప్పారు. యూనియన్ల నాయకులు జర్నలిస్టు ల సమస్యల ను పట్టించుకోకుండా స్వంత ప్రయోజనాల కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే వారికి భజనలు చేయడం అలవాటుగా మార్చుకున్నారనీ ఆయన వెల్లడించారు. ఏ జర్నలిస్టులైన యూనియన్ నాయకుల ప్రశ్నిస్తే వారికి అక్రిడిటేషన్ రాకుండా చేయడం, పత్రిక పరంగా ఇబ్బందులకు గురి చేయడం వారి నైజన్నారు. ఇటీవల జర్నలిస్టుల ప్లాట్ల విషయంలో నిజమైన జర్నలిస్టు లకు అన్యాయం చేశారన్నారు. అర్హత లేని వారి కిహో ప్లాట్లను ధారాదత్తం చేశారని ఆయన చెప్పారు. మూడు యూనియన్ల నాయకులు బద్ధ శత్రువులు గా ఉన్న వారు జర్నలిస్టు ల ప్లాట్ల పంపిణీ విషయంలో అందరు ఒక్కటై నిజమైన జర్నలిస్టు లకు ప్లాట్లు రాకుండా చేశారన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ని ఇద్దరు వ్యక్తులు, జర్నలిస్టు సంఘాల నాయకులు కొందరు ఏకమై హైదరాబాద్ లో ఒక ఖరీదైన హోటల్ ల్లో రూం అద్దెకు తీసుకుని జర్నలిస్టు ల ప్లాట్ల స్థలాల సర్టిఫికెట్లు పంచుకుని ఇతరులకు అమ్మేసే ప్రయత్నం చేశారని ఆయన చెప్పారు. అయితే, అదే కాలంలో అసెంబ్లీ ఎన్నికలు రావడం అధికార పార్టీ మారిపోవడంతో వీరి బండారం ఒక్కొక్కటి వెలుగు చూస్తున్నాయని ఆయన చెప్పారు. ఇంత కాలం సంఘాల నాయకుల అరాచకాలను భరించిన జర్నలిస్టు లు అందరు ఒక్కతాటిపైకి వచ్చి ప్రెస్ క్లబ్ కమిటీ వేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటికి కొంత మంది జర్నలిస్టు లను తమ అదుపాజ్ఞాలో ఉంచుకునే ప్రయత్నం లో యూనియన్ నాయకులు శత విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అవకాశవాద, అవినీతి పరులైన యూనియన్ నాయకుల మాటలు నమ్మవద్దన్నారు. యూనియన్ నాయకులు తమహోఉనికి కోల్పోతుందనే భయంతో ఇప్పటి కి కొంత మంది జర్నలిస్టులను తప్పు తోవ పట్టిస్తున్నారని ఆయన చెప్పారు. ఇప్పటికైనాహోసోదర జర్నలిస్టు లు అవకాశ వాదా యూనియన్ నాయకుల మాటలు నమ్మవద్దని కోరుచున్నారు. ఒక ప్రణాళిక బద్ధంగా జర్నలిస్టు ల సమస్యలను కలసి కట్టుగా పరిష్కరించుకోవడం కోసం కలసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ నాయకులు వర్కింగ్ తదితరులు పాల్గొన్నారు

**వనపర్తి ప్రెస్ క్లబ్ కమిటీ**

అధ్యక్షులు గా అంబటి సామన్న, ప్రధాన కార్యదర్శి గా పి.పవన్ కుమార్, కోశాధికారి గా జి రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు గా రవి శంకర్ గౌడ్, రవి ప్రసాద్, సంతోష్ కుమార్ యాదవ్, కే హుస్సేన్, ఆంజనేయులు యాదవ్, కార్యదర్శిలు గా కడమంచి శేఖర్, సాయిరాం, నాకొండ యాదవ్, అశోక్ గౌడ్, సహాయ కార్యదర్శులు గా ప్రవీణ్ కుమార్, ఎంఏ.అలీమ్, కే గోపాల్, సలహాదారులు గా లింగన్ గౌడ్, దశరథం, పూరి సురేష్, భక్త రాజు, ప్రచార కార్యదర్శిలు గా డి .శ్రీనాథ్, ముంత రవి,,గుజ్జుల స్వామి, కమిటీ సభ్యులు గా జి.రవి, నరసింహ రాజు, ఏ.బాలరాజు, కృష్ణయ్య, లక్ష్మీనారాయణ, ఎండి ఖలీల్, వేణుగోపాల్, మనోహర్, జి.బిసన్న, సోషల్ మీడియా ఎం.అరుణ్ కుమార్, విష్ణు, టి.మహేష్ లను ఎన్నుకున్నారు.

# చలో హైదరాబాద్





గరిడేపల్లి, మార్చి 12(తీన్మార్ న్యూస్): హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నటువంటి బూతు అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి ముఖ్య అతిథులు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అభినవ సర్దార్ అమిత్ షా బూతు స్థాయి అధ్యక్షులకు కార్యకర్తలకు మోడీ 400 పార్లమెంటు గెలుచుకొని అధికారాన్ని ముచ్చటగా మూడవసారి ప్రధానిగా చేయటానికి దిశా నిర్దేశం చేయటానికి విజయ సంకల్ప సమ్మేళననానికి విచ్చేయుచున్నందున విచ్చేయుచు సందర్భంగా హుజూర్నగర్, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలు నాయకులు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా శ్రీలత రెడ్డి ఆధ్వర్యంలో టౌన్ మండల గ్రామ నాయకులు, తరలి వెళ్ళారు.

# మినరల్ డెవలప్ మెంట్ ఫండ్ తో బోర్లు ఏర్పాటు

కోదాడ రూరల్, మార్చి 12(తీన్మార్ న్యూస్): అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎటువంటి నీటి సమస్యలు లేకుండా ప్రజల అవసరాలకు, దాహం తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో ప్రతి గ్రామంలో మినరల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి బోర్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అమీనాబాద్, పాతగోల్ తండా ఆవాస గ్రామం మీట్యాతండా, వసంతపురం ఆవాస గ్రామం తెల్లబండతండా, త్రిపురవరం గ్రామాలలో కేవలం కొద్ది రోజుల లోపే పూర్తిస్థాయిలో బోర్లు వేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, నీటి సమస్య పరిష్కారానికై మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి నిత్యం చొరవ చూపుతున్నారని వారు పేర్కొన్నారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని మండల వ్యాప్తంగా నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగుల్ మీరా, మండల యూత్ ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులకు భూమి పూజ

దేవరకద్ర ప్రతినిధి, మార్చి 12(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, కొత్తకోట మండలం, కానాయపల్లి గ్రామం శ్రీ కోటిలింగేశ్వర దత్త దేవస్థానం దగ్గర కొత్త కాలనీలో సిసి రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ రావుల సురేందర్ నాథ్ రెడ్డి భూమి పూజ చేసి ప్రారంభించారు. అనంతరం రాసమోని శ్రీనివాస్, శివకుమార్, రాములు, జగదీష్, రాములు ను సిసి రోడ్డు నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ అధ్యక్షులు రాములు, మాజీ సర్పంచ్ గోకరయ్య, మాజీ ఉపసర్పంచ్ లక్ష్మీనారాయణ, మాజీ ప్రెసిడెంట్ సిద్ధన్న, చిన్న రాములు, కరాటి శివ, కుక్కన్న, ఆంజనేయులు, గిరి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థిని చితక బాదిన ఉపాధ్యాయునిపై కేసు నమోదు

టేక్మాల్, మార్చి 12(తీన్మార్ న్యూస్): విద్యార్థిని చితక బాదిన కీచక ఉపాధ్యాయుడు చంద్ర ప్రకాష్ పై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ దయానంద్ తెలిపారు. గత రెండు నెలల క్రితం మెదక్ జిల్లా, టేక్మాల్ మండలం, దనుర గ్రామానికి చెందిన కుమార్ అనితల కుమారుడు మనోహర్ 7 ను చితక బాదడంతో కాలునరం చితికిపోయి నడువలేని స్థితిలో ఉన్నాడని సోమవారం బాధిత కుటుంబం ఫిర్యాదు చేసింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# రెండో విడత దళితబంధు నిధులు వెంటనే విడుదల చేయాలి.. గన్‌పార్కు వద్ద లబ్ధిదారుల ధర్నా



హైదరాబాద్ : రాష్ట్రంలో రెండో విడత దళిత బంధు నిధులను వెంటనే విడుదల చేసి గ్రౌండింగ్ అయిన లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని గన్ పార్క్ వద్ద రాష్ట్ర దళిత బంధు సాధన సమితి అధ్యక్షులు కోగిల మహేష్, రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపట్టారు.
ఈ సందర్భంగా అమరవీరులకు నివాళులర్పించారు.
ఈ సందర్భంగా కోగిల మహేష్, సమ్మయ్య మాట్లాడుతూ.. నూతన ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కావస్తున్న రెండో విడత దళిత బంధు నిధులు జమ చేయకపోవడం దారుణమన్నారు. ఈ నెల 12వ తేదీన జరగబోయే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో జిల్లా కలెక్టర్ల అకౌంట్‌లో ఉన్నటువంటి డబ్బులను రెండో విడత దళిత బంధు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసి వారికి న్యాయం చేయాలన్నారు. వివిధ దశలలో శాంతియుత మార్గాల ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టామని రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతోనే గన్ పార్క్ వద్ద ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.
రేపటి కేబినెట్‌లో స్పష్టమైన ప్రకటన చేసి అలాగే దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చే ఏ సంక్షేమ పథకానికైనా చట్టరూపం తీసుకువచ్చేలా నూతన ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే పార్లమెంటు ఎన్నికలే ఎజెండాగా దళిత బంధు లబ్ధిదారులందరూ కార్యాచరణను సిద్ధం చేసుకోవాల్సి వస్తుందని వారు తెలిపారు. ప్రతి పార్లమెంటు నియోజకవర్గం వర్గానికి 100 మంది దళిత బంధు లబ్ధిదారులు నామినేషన్ వేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత బంధు కోఆర్డినేటర్ మడికొండ రమేష్, కావేరి చిన్ని కృష్ణ, రాష్ట్ర నాయకులు బోనగిరి శ్రీనివాస్, బాలనర్సు, ఎలకంటి దేవయ్య దర్శనాల సంజీవ, ఏకు కార్తీక్, కోట ప్రమోద్, రాంబాబు, బియ్యం శ్రీను, జన్నారపు శ్రీనివాస్, ఆరెందుల కుమార్, తోగరు అశోక్, చంటి భద్రయ్య, జనగాం రవీందర్, కనకం రంజిత్, దేపాక శ్రీరామ్, గంగర్ల వెంకటేశ్వర్లు, పూసల నరసింహారావు, సాంబశివరావు, రూపేష్, మధు, మాఊరి వెంకన్న, కావేరి సూరయ్య, వివిధ జిల్లాల దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికై సీఎం స్పష్టమైన విధానం ప్రకటించాలి


**- హామీలు ఇవ్వడం కాదు.. నిధులు కేటాయించి, అభివృద్ధి పరచాలి**

**- ఆచరణాత్మక విధానం కావాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని**




కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికై గత ముఖ్యమంత్రులు చేసిందేమీ లేదని, రాష్ట్ర నూతన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా అభివృద్ధికి స్పష్టమైన విధానం ప్రకటించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఉద్ఘాటించారు. నిధులు కేటాయించి, అభివృద్ధి పరచాలని, హామీలు ఇవ్వడం కాదు.. ఆచరణాత్మక విధానం కావాలని స్పష్టంచేశారు. ఆదివారం కొత్తగూడెం పట్టణంలోని మంచికంటి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశాంలో పోతినేని మాట్లాడారు. జిల్లాకు మొదటి సారిగా వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీగా స్వాగతం చెబుతున్నామన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం స్పష్టమైన హామీలు ఇవ్వాలని, ఆచరణాత్మకమైన పాత్ర పోషించేలా నిధులు కేటాయించాలన్నారు. భద్రాచలం అభివృద్ధికి గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలులో నిర్లక్ష్యం వహించారని ఒక్క రూపాయి కూడా వెచ్చించింది లేదని, అందుకే ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే పనులే చెప్పాలని, చెప్పినవి కచ్చితంగా అమలు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసినప్పటికీ, సరైన సౌకర్యాలు, సిబ్బంది, సంబంధిత వైద్య పరికరాలు లేవని, దాంతో సామాన్య ప్రజలు అనేక సమస్యలు గురవుతున్నారన్నారు.
వైద్య పరికరాలు, డాక్టర్ల సంఖ్యను పెంచి, సిబ్బందిని కూడా సమకూర్చి అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులకు వైద్యం అందుబాటులోకి వచ్చే విధంగా జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలన్నారు. షెడ్యూల్లో పరిశ్రమల్లో కనీస వేతనం అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిశ్రమలకు కేంద్రంగా ఉందని, షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న ఉద్యోగులకు, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని తెలిపారు. అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని, విలేకరులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని నేటికి కేటాయించలేదని వెంటనే విలేకరులకు ఇంటి స్థలాలు ఇచ్చి, ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలందరికీ హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు.
ఏపీలో కలిపిన 5 పంచాయతీలను భద్రాచంలో కలపాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఐఏఎం ఏర్పాటు కోసం కృషి చేయాలని అన్నారు. జిల్లాకు ప్రాజెక్టుల పేరుతో పెద్దఎత్తున నష్టం జరిగిందని, తగిన నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులు అభివృద్ధి పరచాలని అన్నారు. జిల్లాలో ఉన్న 84 వేల మంది పోడు సాగుదారులు.. రెండు లక్షల 90 వేల పైచిలుకు ఎకరాలకు దరఖాస్తు చేసుకోగా, 50వేల మందికి ఒక లక్ష యాభై వేల ఎకరాలు భూమికి పట్టాలు ఇచ్చారని మిగతా వాటికి హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. తునికాకు సేకరణలో రాష్ట్ర మొత్తం 119 కేంద్రాలు ఉంటే కేవలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 27 కేంద్రాలు ఉన్నాయని, తునికాకు సేకరణ పనులు ప్రారంభించాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం-పాల్వంచ పట్టణాలకు కలిపే బైపాస్ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ట్రాఫిక్ సమస్యను పరిష్కరించి, ప్రజల ప్రాణాలని కాపాడాలని అన్నారు. సీతారాం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి రైతులందరికీ నీరు అందేలా చేయాలని కోరారు. హామీలు అమలు నిర్దిష్ట సమయంలో అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల పార్టీ అధ్వర్యంలో ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని అన్నారు.
సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే.రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ.నర్సారెడ్డి, లిక్కి బాలరాజు పాల్గొన్నారు.

# ప్లీజ్ నన్ను పాస్ చేయండి సార్.. లేదంటే పెళ్లి చేస్తారు..



బోర్డు పరీక్షలు వచ్చాయంటే చాలు విద్యార్థుల్లో ఆందోళన మొదలవుతుంది. పరీక్షల్లో పాస్ అవుతామో, ఫెయిల్ అవుతామో అనే భయం మొదలవుతుంది. పరీక్షలో పాస్ అయ్యేందుకు కొంతమంది వింత వింత సమాధానాలు రాస్తూ ఉంటారు.
అలాగే సినిమా స్టోరీలు, కవిత్వాలు రాస్తూ ఉంటారు. మరికొంత మంది తమలో ఉన్న టాలెంట్ ని బయటపడతూ ఉంటారు. కొంతమంది వారి ఇంట్లో సమస్యలను రాసి టీచర్లను బతిమిలాడుకుంటారు. విద్యార్థులు ఇలా తయారవ్వడానికి వారి తల్లిదండ్రులే ముఖ్య కారణం. అయితే ఇలాంటి ఒక జవాబు పత్రమే ఇప్పుడు వైరల్ అవుతోంది.
కొంతమంది ఇండ్లలోని విద్యార్థులు తమ తల్లిదండ్రులు పెట్టే ప్రెషర్ ను తట్టుకో లేరు. పరీక్షల్లో ఫెయిల్ అయినా తక్కువ మార్కులు వచ్చినా ఇంట్లో వాళ్లు ఏమంటారో అని విద్యార్థులు భయపడుతూ ఉంటారు. అలాగే కొంతమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతూ ఉంటారు. మరికొంతమంది సిల్లీ విద్యార్థులు బోర్డ్ ఎగ్జామ్ పేపర్ లో వారి బాధను బయటపెడతారు. ఏదో ఒకలా తమని పాస్ చేయాలని బతిమిలాడుతూ ఆన్సర్ షీట్ నింపుతారు.
ఇలాంటి ఒక వింత సమాధానమే బీహార్ లో ఓ విద్యార్థి రాసింది. ఇటీవల బీహార్ లో జరిగిన మెట్రిక్యులేషన్ పరీక్షల్లో ఈ సమాధానాలు వెలుగులోకి వచ్చాయి. ఓ విద్యార్థిని ఆన్సర్ షీట్ లో 'నేను పేదింటి అమ్మాయిని. నన్ను దయచేసి పాస్ చేయండి సార్. లేకపోతే మా నాన్న నాకు పెళ్లి చేసేస్తారు. ఈ పెళ్లి నాకు ఇష్టం లేదు. దయచేసి నా పరువు కాపాడండి సార్' అని బతిమిలాడుకుంటూ సమాధానం రాసింది. ఇలాంటి వింత సమాధానాలను చూసిన టీచర్లు ఆశ్చర్యపోతున్నారు.

# ప్రతి హామీని చిత్తశుద్ధితో నెరవేరుస్తాం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



హనుమకొండ: ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో అమలు చేస్తామని వరంగల్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హన్మకొండ, వరంగల్ పట్టణాల్లో మంత్రులు కొండా సురేఖ, సీతక్కతో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. కాకతీయ యూనివర్సిటీ పరిధిలో 11 అభివృద్ధి పనులను రూ.68 కోట్లతో పనులు ప్రారంభించారు. కె-హబ్, భారత రత్న పీవీ నరసింహారావు నాలెడ్జ్ సెంటర్, మెన్స్ హాస్టల్, సమ్మక్క, సారలమ్మ ఉమెన్స్ హాస్టల్స్, అకాడమిక్, అకాడమిక్ బ్లాక్ 3, ఎంబీఏ బిల్డింగ్, మెన్ డైనింగ్ హాల్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ రెండో ఫ్లోర్, కాంపౌండ్ హాల్, తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం పూర్తయిన భవనాలను పరిశీలించారు. హన్మకొండలోని సమ్మయ్యనగర్‌లో సమగ్ర వరద నీటి కాలువల నిర్మాణానికి శంకుస్థాపన, బాలసముద్రంలోని చిల్డ్రన్స్ పార్క్ ఆధునీకరణ పనులకు సంబంధించిన శిలాఫలకాల్ని ఆవిష్కరించారు. వికలాంగులకు వెహికల్స్, లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని కాదని రెండు పర్యాయాలు కేసీఆర్‌కు అవకాశం ఇస్తే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని, ఇవ్వకుండా మోశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చామని, ఆ హామీలో భాగంగా అధికారంలోకి వచ్చిన 72 రోజుల్లో 31వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. 75 రోజుల్లో 11,062 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినట్టు తెలిపారు. గత ప్రభుత్వం టీఎస్పీఎస్సీ ద్వారా నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్ లీకేజీకి పాల్పడితే తాము అధికారంలోకి వచ్చాక యుద్ధ ప్రాతిపదికన అవినీతి అధికారులను తొలగించి నిజాయితీపరులైన అధికారులు నియమించినట్టు తెలిపారు. ప్రజా పాలన ద్వారా అధికారులే ప్రజల వద్దకు వెళ్లి వారి అవసరాలు తెలుసుకున్నారని, తాము ప్రజల అవసరాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులకు 15తేదీ వరకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని, తాము అధికారంలోకి వచ్చాక 1 నుండి 3వ తేదీ లోపు జీతాలు చెల్లిస్తున్నామన్నారు. ప్రభుత్వం విద్యా వైద్యానికి పెద్దపీట వేస్తుందన్నారు. కాకతీయ యూనివర్సిటీ యూనివర్సిటీ ఏర్పాటైనప్పటి నుంచి కాంపౌండ్ లేదని, యూనివర్సిటీ భూములు కబ్జా కాకుండా సర్వే చేసి కాంపౌండ్ వాల్ నిర్మించనున్నట్టు తెలిపారు. 11వ తేదీన భద్రాచలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్టు చెప్పారు. కార్యక్రమాల్లో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట, మహబూబాబాద్ ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, భూక్య మురళీనాయక్ కార్పొరేటర్లు, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య రమేష్ తదితరులు ఉన్నారు.

# గతం వద్దు..భవిష్యత్తు గురించి ఆలోచిద్దాం

**- మూడు తొమ్మిదులు పోయినా రుణమాఫీ కాలే..**

**- కాంగ్రెస్ మాయమాటలతో ప్రజలు మోసపోయారు**

**- మార్చి 17తర్వాత ప్రజల్లోకి వెళ్దాం**

**- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



కామారెడ్డి: ప్రస్తుతం మనం గతం గురించి మాట్లాడుకోవద్దని.. భవిష్యత్తు గురించి ఆలోచిద్దామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు. డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్ జనవరి 9, ఫిబ్రవరి 9, మార్చి 9 మూడు తొమ్మిదులు పోయినా ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సత్య గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లోకి వెళ్తున్నారని ఏ కార్యకర్త కూడా దిగులు చెందాల్సిన అవసరం లేదన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన గంప గోవర్ధన్ మీకు అండగా ఉన్నారని, ఉంటారని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో తాము ఎంత ఇబ్బంది పడుతున్నారో రైతులకు తెలుసని, పంటలు ఎండిపోయి పెట్టుబడి రాక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. గొర్రె కసాయి వాడిని నమ్మినట్టు రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్, బీజేపీ మాయమాటలు నమ్మి మోసపోయారన్నారు. రైతుబంధు మూడెకరాలకు మించి ఇప్పటికీ పడలేదని, కేసీఆర్ కామారెడ్డిలో గెలిస్తే రైతుల పొలాలు గుంజుకుంటాడని కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించారని తెలిపారు. రాష్ట్రంలో 119 ఎమ్మెల్యే సీట్లలో 39 సీట్లు గెలవడం చిన్న విషయం కాదని, ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా వారి పక్షాన ఉండి వారికి న్యాయం చేయడానికి బీఆర్ఎస్ పార్టీ కొట్లాడుతుందని చెప్పారు. తండ్రి పేరు చెప్పుకొని నేను పదవులు పొందుతున్నానని రేవంత్ అంటున్నారని, బరాబర్ మా తండ్రి పేరు చెప్పుకుంటానని, ఆయన తెలంగాణ కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన వ్యక్తి అని స్పష్టంచేశారు. రేవంత్‌రెడ్డికి రైతులపై ప్రేమ ఉంటే పార్లమెంట్ కోడ్ అమల్లోకి వచ్చేలోపు రైతులకు ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తానన్న దానికి జీవో తేవాలని తెలిపారు. ప్రస్తుతం కరెంటు సరిగ్గా లేక నీరందక ఎండుతున్న వరి పంట పొలాలకు ఎకరానికి రూ.10వేల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో తాము ఇచ్చిన హామీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీకి మార్చి 17 నాటికి వంద రోజులు నిండుతాయని, ఆ తర్వాత మనమంతా జనాల్లోకి వెళ్లి ఇచ్చిన హామీలు ఎందుకు అమలుకాలేదో నిలదీద్దామన్నారు. అనంతరం మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ విప్ గంప గోవర్ధన్ మాట్లాడారు. సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ముజిబొద్దీన్, ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మెన్ పరికి ప్రేమ్‌కుమార్, ఐసీడీఎస్ వైస్‌చైర్మెన్ ఇంద్రసేనారెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవి, తిరుమల్‌రెడ్డి, సుమిత్రానంద్, రమేష్‌గుప్తా, లోయపల్లి నర్సింగరావు, జెడ్పీటీసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్ కలెక్టర్లకు గృహజ్యోతి కష్టాలు


**- వీధులపాలవుతున్న కుటుంబాలు**

**- ప్రత్యామ్నాయాలు చూపాలి : టీఎస్‌యూఈఈయూ డిమాండ్**

హైదరాబాద్: విద్యుత్‌శాఖలో బిల్ కలెక్టర్లకు గృహజ్యోతి కష్టాలొచ్చిపడ్డాయి. ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ప్రకటించడంతో బిల్లులు చెల్లించేవారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దాదాపు 30 ఏండ్లుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో 600 మంది బిల్ కలెక్టర్లు కమిషన్ పద్ధతిలో పనిచేస్తున్నారు. ఇప్పుడు వీరి కొలువులకే ఎసరు వచ్చింది.
బిల్ కలెక్షన్ తగ్గడంతో సిబ్బందిని తగ్గించుకోవాలని విద్యు త్ సంస్థలు భావిస్తున్నాయి. బిల్ కలెక్టర్లుగా పనిచేస్తున్న 600 మంది ఉమ్మడి రాష్ట్రంలో ఏపీఎస్‌ఈబీ ఉన్నప్పటి నుంచి, ఇప్పటి డిస్కంల వరకూ పనిచేస్తున్నారు. 1987లో ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వ హయాంలో విద్యుత్ సంస్థల్లో స్లాబ్ సిస్టం అమల్లో ఉండేది. అప్పుడు వీరందరూ శాశ్వత పనివిధానంలో ఏజెన్సీల ద్వారా నియమితులయ్యారు. విద్యుత్ రెవెన్యూ కార్యాలయాల్లో క్యాషియర్స్ చేయాల్సిన పనిని కాంట్రాక్ట్ పద్ధతిలో బిల్ కలెక్టర్ల ద్వారా చేయిస్తున్నారు. ఇప్పటికే ఆన్‌లైన్ పేరుతో ప్రజలు విద్యుత్ బిల్ కలెక్షన్ సెంటర్ల వద్దకు వచ్చి డబ్బులు చెల్లించడం తగ్గిపోయింది.
విద్యుత్ సంస్థలు కూడా ఆన్‌లైన్‌లోనే డబ్బులు కట్టండంటూ ప్రచారం చేయడంతో బిల్ కలెక్టర్లకు వచ్చే కమిషన్ మొత్తం గణనీయంగా పడిపోయింది. గృహజ్యోతి పథకం అమల్లోకి రాకముందు వీరికి నెలకు కమిషన్ పద్ధతిలో నెలకు రూ.3 వేల నుంచి రూ.5వేల వరకు వచ్చేది. ఇప్పుడు ఆ సొమ్ము కూడా వచ్చే పరిస్థితి కనిపించట్లేదని బిల్ కలెక్టర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గడచిన 18 ఏండ్లుగా యాజమాన్యాలు వీరికిచ్చే పీస్‌రేట్ చార్జీలను కూడా పెంచలేదు. 2005లో సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటం చేస్తే పెరిగిన కమిషనే వీరికి ఇప్పటికీ వర్తిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో వీరు కూడా సకల జనుల సమ్మెలో పాల్గొన్నారు. 36 రోజులు విధులకు దూరంగా ఉండి, ఆర్థికంగా నష్టపోయారు. విద్యుత్ సంస్థల్లో ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 23 వేల మంది కార్మికులను ఆర్టిజన్‌లుగా గుర్తించారు. కానీ అప్పటికే 25 ఏండ్లుగా రెవెన్యూ కార్యాలయంలో పనిచేస్తున్న బిల్ కలెక్టర్లను ఈపీఎఫ్, ఈఎస్ఐ లేవనే సాకుతో 2016లో ఆర్టిజన్స్‌గా గుర్తించలేదు. శాశ్వత పని విధానంలో ఏండ్ల తరబడి పని చేస్తున్న కార్మికులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ ఇవ్వకుండా పని చేయించుకోవడం ముమ్మాటికీ యాజమాన్య నిర్లక్ష్యమే! దీనికి ఆయా విద్యుత్ సంస్థలే జవాబుదారీ వహించాల్సి ఉంటుంది. కానీ దాన్ని ఒప్పుకొనేందుకు ప్రభుత్వం, యాజమాన్యం సిద్ధంగా లేకపోవడం గమనార్హం.
కరోనా సమయంలోనూ బిల్ కలెక్టర్లు విధులు నిర్వహించారు. అయినా ప్రభుత్వ గుర్తింపునకు నోచుకోలేదు. విద్యుత్ సంస్థల్లో పర్మినెంట్ కార్మికులకు నాలుగు సార్లు వేతన ఒప్పందాలు జరిగినా, వీరికి మాత్రం కమీషన్ చార్జీలు పైసా పెరగలేదు. ఆన్‌లైన్‌లో బిల్లుల చెల్లింపు, గ్రామాల్లో ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ సిబ్బంది కూడా విద్యుత్ బిల్లులు వసూలు చేస్తుండటంతో బిల్ కలెక్టర్ల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతున్నది. ఈనెల 1వ తేదీ నుంచి విద్యుత్ సంస్థలు వినియోగదారులకు గృహజ్యోతి స్కీం ద్వారా జీరో బిల్లులు ఇస్తున్నాయి. దీనితో ఉన్న కొద్ది ఆర్థిక ఉపాధిని కూడా కోల్పోతున్నారు. ప్రభుత్వం, విద్యుత్ సంస్థల యాజమాన్యాలు మానవతా కోణంలో తమకు ప్రత్యామ్నాయ పని చూపాలనీ, ఆర్టిజన్లుగా గుర్తించి వేతనాలు చెల్లించాలని కోరుతున్నారు. మూడు దశాబ్దాలుగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ఏదో ఒక రోజు సంస్థలో పర్మినెంట్ అవుతామనే ఆశతో పనిచేస్తున్నామని బిల్ కలెక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పాలల్లో పురుగు మందు కలిపి కన్నబిడ్డలనే కడతేర్చారు!

**- ఈ దారుణం తల్లిదండ్రుల పనే?**



గార్ల: చిన్నారులకు పాలల్లో పురుగు మందు కలిపి హతమార్చిన విషాద ఘటన మహబూబాబాద్ జిల్లా గార్ల మండలంలో ఆదివారం చోటుచేసుకున్నది. పోలీసులు కథనం ప్రకారం.. సీతంపేట గ్రామ పంచాయతీ శివారు అంకన్నగూడేనికి చెందిన పెండగట్ల అనిల్‌కుమార్, దేవికి ఐదేండ్ల క్రితం వివాహమైంది. వీరికి లోహిత(2), 11 నెలల జస్విత ఉన్నారు.
అనిల్ ట్రాక్టర్ డ్రైవింగ్‌తోపాటు వ్యవసాయం చేస్తున్నాడు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. వారం రోజులుగా వీరు అత్తగారిల్లు అయిన నామాలపాడులో ఉంటున్నారు. శనివారం సాయంత్రం అంకన్నగూడెం వచ్చారు. రాత్రి భార్యాభర్తల మధ్య ఏం జరిగిందో తెలియదు కాని, ఇద్దరు చిన్నారులకు పాలల్లో పురుగు మందు కలిపి తాగించారు.
వెంటనే అనిల్‌కుమార్, దేవి అక్కడి నుంచి పారిపోయారు. పక్కనే ఉండే చిన్నారుల తాత పెండగట్ల వెంకన్న ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ఇంట్లోకి వెళ్లి చూడగా ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్టు గమనించి ఇరుగు పొరుగు వారికి తెలిపాడు. మంచం పక్కన పాల డబ్బా, పురుగుమందు డబ్బా పడి ఉన్నాయి. విషయం తెలుసుకున్న డీఎస్పీ తిరుపతి, గార్ల-బయ్యారం సీఐ రవి, ఎస్సై జీనత్‌కుమార్ అక్కడికి చేరుకొని వివరాలు సేకరించారు. వెంకన్న ఫిర్యాదుతో ఎస్సై జీనత్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 'పాటగూడ' పానీపాట్లు.. తాగునీటి కోసం

## ఊరంతా కలిసి కొత్త బావి తవ్వకం

**కేసీఆర్ సర్కారులో ఇంటింటికీ 'భగీరథ' నీరు అధికారుల నిర్లక్ష్యంతో మూడు నెలలుగా అందని నీళ్లు**

**వేసవి నేపథ్యంలో**

కుమ్రం భీం ఆసిఫాబాద్ : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాటగూడ.. తాగునీటి కోసం పడరాని పాట్లు పడుతున్నది. కేసీఆర్ సర్కారులో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీరు రాగా.. ప్రస్తుతం గుక్కెడు నీటి కోసం తండ్లాడుతున్నది. చివరకు ఎవరో వస్తారని ఎదురుచూడకుండా కొలాం గిరిజనులంతా ఏకమై బావి తవ్వుకుంటున్నారు. పాటగూడలో 40 ఇండ్లు ఉండగా.. దాదాపు 240 వరకు జనాభా ఉంది. 500 వరకు ఆవులు, మేకలు తదితర జీవాలున్నాయి. కేసీఆర్ సర్కారులో మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేసి రోజూ తాగునీరందించారు. ప్రస్తుతం 'మిషన్ భగీరథ' నిర్వహణ సరిగా లేక.. మరమ్మతులు చేపట్టక నీరందడం లేదు. ఇక చేసేదేమీ లేక గిరిజనులు అష్టకష్టాలు పడుతూ గ్రామ పొలిమేరలో ఉన్న బావి వద్దకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. వేసవి రావడంతో ప్రస్తుతం ఆ బావిలో నీళ్లు కూడా అడుగంటి పోతున్నాయి.



కలిసికట్టుగా బావి తవ్వకం

ప్రస్తుత వేసవిలో తాగునీళ్లకు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామానికి కిలోమీటర్ దూరంలో ఉన్న వాగులో గ్రామస్థులంతా కలిసి కొత్తగా బావి తవ్వుకుంటున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా బావి తవ్వకంలో పాలుపంచుకుంటున్నారు.

నిత్యం తెల్లవారు జామున 4 గంటలకు నిద్ర లేవడం.. ఇదివరకు ఉన్న బావి వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకోవడం.. హడావుడిగా ఇంటి పనులు పూర్తి చేసుకోవడం.. ఆపై వాగులో బావి తవ్వడం తప్ప మరే పనిచేయడం లేదు. అధికారులు ఇప్పటికైనా స్పందించి కేసీఆర్ సర్కారు ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ ట్యాంకులకు మరమ్మతులు చేపట్టి తాగునీరు సరఫరా చేయాలని వారు కోరుతున్నారు.

# నిరుద్యోగుల నిరసన జ్వాల.. జీవో 46ను

## వెంటనే రద్దు చేయాలని ఆందోళన బాట

**- గ్రూప్ పోస్టులు పెంచాలంటూ ఇందిరాపార్కు వద్ద ధర్నాకు యత్నం**

**- అడ్డుకున్న పోలీసులు.. అశోక్ సహా పలువురి అరెస్టు, విడుదల**

ఎల్బీనగర్: నిరుద్యోగులు రగిలిపోయారు.. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై ధ్వజమెత్తారు.. ఆందోళన బాటపట్టారు. జీవో 46ను రద్దు చేయాలని, గ్రూప్ 1,2,3 పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్కు వద్ద ఆదివారం ధర్నాకు పిలుపునిచ్చారు. నిరుద్యోగ యువతతో కలిసి ఓ ఇన్‌స్టిట్యూట్ నిర్వాహకుడైన అశోక్ ఇందిరాపార్కు వద్దకు వెళ్లేందుకు యత్నించగా, అనుమతి లేదని పోలీసులు పేర్కొనడంతో దిల్‌సుఖ్‌నగర్‌లోని తన ఇన్‌స్టిట్యూట్ వద్దే ఆయన ఆందోళనకు దిగారు. ఈ దశలో పెద్ద ఎత్తున నిరుద్యోగులు అక్కడికి చేరుకోగా, పోలీసులు అశోక్‌ను అరెస్టు చేసి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో ధర్నా కార్యక్రమం కాస్తా అందోళనకు దారితీసింది. పెద్ద ఎత్తున నిరుద్యోగులు దిల్‌సుఖ్‌నగర్ కూడలి వద్దకు చేరుకొని అక్కడి నుంచి సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్దకు వెళ్లడంతో ఉద్రిక్తత నెలకొన్నది. డీఎస్సీ పోస్టుల సంఖ్యను పెంచాలని, గురుకుల రిక్రూట్‌మెంట్‌ను అవరోహణ క్రమంలో భర్తీ చేయాలని నిరుద్యోగులు డిమాండ్ చేశారు. ఖాళీలు చాలా ఉన్నా ప్రభుత్వం చాలా తక్కువ పోస్టులనే భర్తీ చేస్తున్నదని, 1,600 పీఈటీ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 182 మాత్రమే ఉన్నట్టు ప్రభుత్వం చూపిందంటూ నిరుద్యోగులు విమర్శించారు.

ఇంటి వద్దే అశోక్ దీక్ష

సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ వద్ద ఆందోళన కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిరుద్యోగులు తరలివచ్చి అశోక్‌ను విడుదల చేయాలంటూ నినాదాలు చేశారు. దీంతో వ్యక్తిగత పూచీకత్తుపై అశోక్‌ను విడుదల చేశారు. జీవో 46 రద్దు చేయాలని, గ్రూప్స్ పోస్టుల సంఖ్యను పెంచాలన్న



డిమాండ్‌తో చైతన్యపురిలోని తన ఇంటి వద్ద అశోక్ ఆమరణ దీక్ష చేపట్టారు. గ్రూప్1లో 750, 2లో 2వేలు, 3లో మూడు వేల ఖాళీలను పెంచాలని, టెట్ పరీక్ష జర పాలని, డీఎస్సీ ఉద్యోగాల సంఖ్యను పెంచాలని, జీవో 46ను రద్దు చేయాలని అశోక్ డిమాండ్ చేశారు. అంతకు ముందు దిల్‌సుఖ్‌నగర్ రాజీవ్‌చౌక్ మెట్రోస్టేషన్ వద్ద కూడా పెద్ద ఎత్తున నిరసనకు దిగిన నిరుద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇదేమి రాజ్యం, ఇదేమి రా జ్యం.. దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం.. అన్న నిరుద్యోగ అభ్యర్థుల నినాదాలు మార్మోగాయి. వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. తన ఇంటిలోనే నిరాహారదీక్ష చేపట్టారు.

పాలమూరులో నిరుద్యోగుల నిరసన

పాలమూరు, మార్చి 10 : ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగులు నిరసన తెలిపారు. ఆదివారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ గ్రంథాలయ ఆవరణలో ఉద్యోగ నియామకాలు చేపట్టాలని పలువురు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము జాన్సన్‌బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే డీఎస్సీలో సోషల్ స్టడీస్ పోస్టులు పెంచాలని, గ్రూప్–2, గ్రూప్–3లోనూ పోస్టులు పెంచాలని, టెట్ పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# అక్రమాల పుట్ట ట్రిబ్.. నియామకాల్లో తవ్వినకొద్దీ

## బయటపడుతున్న అవకతవకలు

హైదరాబాద్, : తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) ఇటీవల చేపట్టిన నియామకాల్లో జరిగిన అవకతవకలు తవ్వినకొద్దీ బయటపడుతున్నాయి. పోస్టుల వారీగా బాధితులు వరుసగా కోర్టుమెట్లు ఎక్కుతున్నారు. రానున్న ఎన్నికల్లో లబ్ధికోసం హడావుడిగా నియామకపత్రాలు అందించిన సర్కారు అక్రమాలు బయటపడుతున్నా నోరుమెదపడం లేదు. ఫిజికల్ డైరెక్టర్ పోస్టుల్లో అనర్హులు ఉన్నట్టు ఇప్పటికే గుర్తించగా, తాజాగా లైబ్రేరియన్ పోస్టులను కూడా అనర్హులకు కట్టబెట్టారని తెలుస్తున్నది. జేఎల్ పోస్టులను సైతం నోటిఫికేషన్‌కు విరుద్ధంగా భర్తీచేశారని అభ్యర్థులు ఆరోపిస్తున్నారు. 160 బోటనీ జూనియర్ లెక్చరర్ పోస్టులకు నోటిఫికేషన్ జారీచేసిన ట్రిబ్ బోటనీతోపాటు బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, మెరైన్ బయాలజీ, బయోసైన్స్, మాడ్రన్ బయాలజీ, ప్లాంట్ సైన్స్‌లో ఎమ్మెస్సీ చేసిన అభ్యర్థులు కూడా అర్హులేనని పేర్కొన్నది. ఆ మేరకు జేఎల్ పోస్టులకు 1:2 మెరిట్ జాబితాను విడుదల చేసింది. డెమోలకు, సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు ఆహ్వానించింది. జేఎల్ బోటనీ పోస్టుకు సంబంధించి ఎంఎస్సీతోపాటు డిగ్రీలో కూడా బోటనీ చదివి ఉండాలని చెబుతూ పలువురు అభ్యర్థులను డెమోకు కూడా అనుమతించలేదు. నోటిఫికేషన్‌కు విరుద్ధంగా ఆంధ్రా యూనివర్సిటీ నుంచి మైక్రోబయాలజీ చేసినవారే జేఎల్ బోటనీకి అర్హులంటూ మరికొందరిని తిరస్కరించి తుది జాబితాను ప్రకటించింది. ట్రిబ్ తీరుపై బాధిత అభ్యర్థి కోర్టును ఆశ్రయించాడు. వాదనలు విన్న కోర్టు నోటిఫికేషన్ ప్రకారం జేఎల్ బోటనీ పోస్టుకు సంబంధించి యూనివర్సిటీతో సంబంధం లేకుండా మైక్రో బయోలజీ అభ్యర్థులు జేఎల్ బోటనీ పోస్టుకు అర్హులని స్పష్టం చేసింది. సదరు అభ్యర్థిని జేఎల్ బోటనీ పోస్టుకు ఎంపికచేయాలని ట్రిబ్ అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాతో కోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. ఈ తీర్పు అనంతరం ఇదే తరహా అభ్యర్థనతో మరో అభ్యర్థి కోర్టును ఆశ్రయించగా అవే ఉత్తర్వులు వర్తిస్తాయని కోర్టు మరోమారు స్పష్టంచేసింది. వీరేకాదు మరెందరో అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు.

ఎంపికలో తికమక

టీజీటీ, డీఎల్, జేఎల్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు సంబంధించి ట్రిబ్ విడుదల చేసిన జాబితా అనేక అనుమానాలకు తావిస్తున్నది.



ఫీమేల్ జెండర్‌పై మేల్ క్యాండిడేట్లను ఎంపిక చేయడం వివాదాస్పదమైంది. డీఎల్ ఇంగ్లిష్, జేఎల్ ఫిజిక్స్ పోస్టులకు సంబంధించి ఆ జాబితాలో ఇద్దరిని ఫీమేల్ జెండర్‌గా చూపిస్తూ ఇద్దరు పురుష అభ్యర్థులను ఎంపిక చేసింది.

లైబ్రేరియన్ పోస్టుల్లోనూ అనర్హులు

లైబ్రేరియన్ పోస్టులను కూడా అనర్హులకు కట్టబెట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మొత్తం 434 లైబ్రేరియన్ పోస్టులకు ట్రిబ్ నోటిఫికేషన్ జారీచేసింది. అందులో 418 పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుదిజాబితాను ప్రకటించింది. లైబ్రేరియన్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ నిబంధనల ప్రకారం 2014 తరువాత ఆచార్య నాగార్జున, అలగప్ప, ద్రవిడతోపాటు ఇతర రాష్ట్రాల్లోని యూనివర్సిటీల నుంచి లైబ్రేరియన్ సైన్స్ కోర్సు పూర్తిచేసిన అభ్యర్థులు అనర్హులు. అయినప్పటికీ ఆ నోటిఫికేషన్‌కు విరుద్ధంగా పలువురిని ఎంపికచేశారని అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అలా ఎంపికైన ఐదుగురిని గుర్తించినట్టు చెప్తున్నారు.

హడావుడి కారణంగానే అవకతవకలు

పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రణాళిక లేకుండా సాగడం, ఒక్క రోజు వ్యవధిలోనే సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తిచేయడం, వారం రోజుల్లోనే నియామక పత్రాలు అందజేయడం కారణంగా అవకతకలు చోటుచేసుకున్నట్టు అభ్యర్థులు విమర్శిస్తున్నారు. పోస్టుల వారీగా వెలుగులోకి వస్తున్న ఘటనలే అందుకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో లబ్ధికోసం ప్రభుత్వం చేసిన ఈ హడావుడితో అభ్యర్థులు నష్టపోతున్నారని వాపోతున్నారు.

# కాసులుంటే చాలు..

**- అధికారంలో ఎవరున్నా ఓకే.. వాటాలు వెళ్తే అక్రమాలకు అడ్డేలేదు**

**- విలువైన భూములు కైవసం**

**- కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములపై ఫిర్యాదులు.. స్పందన కరువు**

**- భూములను కాపాడుతామన్న మాటలు నీటి మూటలేనా..!**

**- అధికార పార్టీ నేతలకే అంతుచిక్కని ప్రశ్న**

'అధికారంలో ఏ ప్రభుత్వం ఉందన్నది కాదు.. ఆ ప్రభుత్వంలోని పెద్దలు తమ కనుసన్నల్లో ఉంటే చాలు' అన్న చందంగా రియల్ వ్యాపారుల వ్యవహారం కొనసాగుతోంది. గత ప్రభుత్వంలో పెద్దల అండతో విలువైన ప్రభుత్వ భూములను కబ్జా పెట్టిన వారు ఇప్పుడు ఆ భూములను కాపాడుకోవడానికి ప్రస్తుత అధికార పార్టీలో ఉన్న వారికీ ఎర వేస్తున్నారు. ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి కాపాడుతామన్న అధికార పార్టీలోని కొంత మంది ముఖ్య నేతలను బడాబాబులు కాసులతో కబ్జా చేస్తున్న పరిస్థితి నెలకొంది. కాసులమాయలో పడి వారు ప్రభుత్వాన్నే మాయ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గత ప్రభుత్వ హయాంలో విలువైన భూములు కబ్జాకు గురయ్యాయి. ఆనాటి ప్రభుత్వ పెద్దల అండతో ప్రభుత్వ భూములు, భూదాన్, వక్ఫ్‌బోర్డు, సిలింగ్, ఫారెస్ట్ భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా పెట్టి వెంచర్లు చేశారు. జిల్లాలో వందల ఎకరాలు అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లాయి. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూములను, చెరువు, కుంటల భూములను కాపాడుతామని చెప్పింది. అందుకు రెవెన్యూ అధికారుల నుంచి మండలాల వారీగా పాత రికార్డు, సేత్వారు ప్రకారం వివరాలు సేకరించే పనిలో పడింది. కానీ పక్కాగా ఆ భూములు ప్రభుత్వ భూములని రెవె న్యూ అధికారులు తేల్చి చెప్పినా ఎలాంటి చర్యలూ తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన వారిపై ఆధికార పార్టీ నాయకులే ప్రభుత్వ పెద్దలకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదని



తెలిసింది. ఫిర్యాదులు చేసిన ఒకట్రెండు రోజుల్లోనే బాధితులకు ఫోన్ కాల్స్ రావడంతో తేరుకోలేకపోతున్నారు.రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లేదారిలో మహేశ్వరం మండ లం కొంగరకుర్దు(ఏ) రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్లు 2 నుంచి 400 వరకు దర్గా సయ్యద్ శారాజ్ ఖత్తాల్ హుస్సేన్ ఖిబ్లా పేరిట రికార్డుల ప్రకారం సుమారు 500 ఎకరాలకు పైగా వక్ఫ్ భూమి ఉంది. 1954 నుంచి రికార్డుల్లో పట్టాదారు కాలంలో దర్గా పేరు నమోదైంది. ఇందులో సర్వే నెంబర్ 86, 87, 88, 89లో సుమారు 52.25 ఎకరాలు భూమిని చెట్కూరి వారసులు సాగు చేసుకుంటున్నారు. 2010లో రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రభుత్వం వక్ఫ్‌బోర్డుకు నష్ట పరిహారం కూడా చెల్లించింది. అయితే ఈ భూమి ఓఆర్ఆర్‌కు ఆనుకొని ఉండటంతో ఆనాటి ప్రభుత్వ పెద్దల కనుసన్నల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు పత్రాలతో ఓఆర్సీలు సృష్టించి 52.25 ఎకరాల భూమిని కాజేశారు. అయితే ఈ భూమి వక్ఫ్‌బోర్డుకు చెందినదిగా రెవెన్యూ అధికారు లు తేల్చి చెప్పారు. అయినా ఆ భూములను కాపాడటం లో గత ప్రభుత్వ వైఫల్యం చెందింది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న ఫిర్యాదుదారులు నిరాశే ఎదురవుతోందంటున్నారు. స్థానికులు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. ఇదే మండలం నాగారం రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181, 182లో 50 ఎకరాల భూదాన్ భూమిని పట్టా భూములుగా మార్చి ప్రభుత్వ పెద్ద అండతో ఓ రియల్ ఎస్టేట్ కంపెనీకి అప్పగించారు. స్థానికులు కోర్టుకు వెళ్లాడంతో కోర్టు ఈ భూములు భూదాన్ భూములని తేల్చింది.అయినా ఇంకా ప్రభుత్వ స్వాధీనం కాలేదని తెలిసింది. ఇలాంటివి జిల్లాలో వందల ఎకరాల ప్రభుత్వ భూములు గత ప్రభుత్వంలో కబ్జాకు గురయ్యాయి. ఆ భూములపై అధికార పార్టీ నాయకులు పెద్దల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆ పార్టీ నేతలు మాట్లాడుకోవడం గమనార్హం.

# ఇంటిపోరు ఇంతింతకాదయా

**- బీజేపీలో ఈటల టార్గెట్‌గా పావులు**

**- పార్టీకి రాజీనామా చేసిన జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి**

**- అసహనంలో కూన శ్రీశైలంగౌడ్**

**- సొంతనేతల నుంచే ఈటలకు ఓటమిగండం**

హైదరాబాద్: 'చెప్పులోన రాయి చెవిలోన జోరీగ.. కంటిలోని నలుసు కాలిముల్లు..ఇంటిలోన పోరు ఇంతింతగాదయ విశ్వదాభిరామ వినురవేమ' అంటూ ఇంటిపోరులోని బాధను చాలా చక్కగా వివరించారు వేమన.

సరిగ్గా ఈటల రాజేందర్ పరిస్థితి ఇప్పుడు ఇలాగే ఉంది. ఆయనకు బయటిపోరు కంటే ఇంటిపోరే ఎక్కువైంది. మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ జిల్లా అధ్యక్షులు పన్నాల హరీశ్‌రెడ్డి ఏకంగా బీజేపీకి ఆదివారం రాజీనామా చేశాడు. ఆయన అసంతృప్తిని పసిగట్టిన రాష్ట్ర నాయకత్వం సంప్రదింపులు జరిపేందుకు యత్నించగా ఆయన వారికి అందుబాటులో లేకుండా పోయారు. చివరకు పార్టీకే రాజీనామా చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డికి ఆదివారం బహిరంగ లేఖ రాశాడు. కూన కుతకుతలాడుతున్నాడు. ఆయన గనుక పార్టీని వీడితే బీజేపీ ఓటుబ్యాంకుకు భారీ గండి పడే అవకాశాలున్నాయి. దీనినిబట్టే తెలంగాణ ఉద్యమ సమయంలో డక్కీలుమొక్కీలు తిని నేతగా ఎదిగిన ఈటల రాజేందర్‌కు బీజేపీలో చేరిన తర్వాత ఏదీ కలిసిరావడం లేదని అర్థమవుతున్నది. బయటి పార్టీల వాళ్ల కంటే సొంత పార్టీలోని నేతలకే ఆయన ఎక్కువగా టార్గెట్ అవుతున్నారు. బీఆర్ఎస్ తాజా ఎంపీ రంజిత్‌రెడ్డి అదే పార్టీ నుంచి మొదట మల్కాజిగిరి నుంచి పోటీచేయాలని భావించారు. కానీ, అక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ బరిలో దిగటంతో




ఆయన వెనక్కి తగ్గారు. పొల్ట్రీరంగంలోని స్నేహబంధంతో ఈటల కోసం రంజిత్‌రెడ్డి సీటును త్యాగం చేశారనే చర్చ రాజకీయాల్లో జోరుగా నడుస్తున్నది. ఇలా బయటి పార్టీ వాళ్లు ఏదోరకంగా సహకరిస్తుంటే బీజేపీలోని కీలక నేతలే ఈటల ఓటమి కోసం పావులు కదుపుతున్నట్టు, ఆ నేతల నుంచే ఈటలకు మరోమారు ఓటమి గండం ఉండనున్నట్టు ప్రచారం జరుగుతున్నది. సీటు ఆశించి భంగపడిన నేతలంతా ఒక్కటై ఈటలకు వ్యతిరేకంగా గ్రూపుకట్టారు. ఆయన ఓటమి కోసం కొందరు ముఖ్యనేతలు తెరవెనుక పావులు కదుపుతుండగా తెర ముందు కూనం శ్రీశైలంగౌడ్, తూళ్ల వీరేందర్‌గౌడ్ ముఖ్యంగా కనిపిస్తున్నారు. మురళీధర్‌రావు వెనుకుండి చక్రం తిప్పుతున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఈటల అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్న వారిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా రూరల్ అధ్యక్షులు విక్రమ్‌రెడ్డి, అర్బన్ జిల్లా అధ్యక్షలు పన్నాల హరీశ్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి, మాజీ ఎంపీ చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, ఏనుగు సుదర్శన్‌రెడ్డి, తదితరులున్నారు. వీరంతా ఈటలకు సహకరించే పరిస్థితి లేదు. ఈటల మాత్రం పార్టీ హార్డ్‌కోర్ శ్రేణులను నమ్ముకుని ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని ఏడు లక్షలకుపైగా ఉన్న ఉత్తర భారతదేశం ఓటర్లు తనకు అండగా నిలుస్తారనే ధీమాతో ఉన్నారు. ఇది ఎంత వరకు సాధ్యం అవుతుందనే దాన్ని వేచిచూడాల్సిందే.

# సమయం ఇవ్వలేం.. వివరాలు వెల్లడించాల్సిందే

## : ఎస్‌బిఐకు సుప్రీం కీలక ఆదేశాలు

న్యూఢిల్లీ : " అదనపు సమయాన్ని ఇవ్వలేం.. ఎన్నికల బాండ్ల వివరాలను రేపటిలోగా వెల్లడించాల్సిందే " అని సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల బాండ్ల వ్యవహారంలో ఎస్‌బిఐ కు కీలక ఆదేశాలను జారీచేసింది. ఎన్నికల బాండ్ల వివరాలను వెల్లడి చేయడానికి గడువును జూన్ 30 వరకూ పొడిగించాలంటూ ఎస్‌బిఐ దాఖలు చేసిన పిటిషన్ పై సోమవారం సుప్రీం కోర్టు విచారణ చేపట్టింది. బాండ్ల వివరాలను వెల్లడించాల్సిందేనని, అదనపు సమయాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల రద్దు ప్రక్రియకు విఘాతం కలిగించడానికి స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐబి) ద్వారా బిజెపి ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతోందని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల బాండ్లను రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించిన సర్వోన్నత న్యాయస్థానం ఆ బాండ్లు ఎవరెవరు కొన్నారు.. ? ఎవరికి ఇచ్చారు అనే అంశాలతో పూర్తి వివరాలను మార్చి 6లోగా ఎన్నికల సంఘానికి నివేదించాలని, ఎన్నికల సంఘం మార్చి 13 కల్లా వాటిని ప్రచురించాలని ఈ ఏడాది ఫిబ్రవరి 14న ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే ఈ గడువు బుధవారంతో ముగియనున్న నేపథ్యంలో




చివరాఖరులో గత సోమవారం మరింత గడువు కావాలంటూ ఎస్‌బిఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు రేపటిలోగా ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని, అదనపు సమయం కేటాయించలేమని ఎస్‌బిఐకి ఆదేశాలు ఇవ్వడం పట్ల సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు వ్యాఖ్యలపై స్పందించిన సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సుప్రీం కోర్టు కోరిన విధంగా వివరాలు బయట పెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ‘భారత్‌తో వివాదం మనకే ప్రమాదం’

## మాల్దీవుల అధ్యక్షుడికి ప్రతిపక్షాల హెచ్చరిక



మాలె, దిల్లీ: చైనాకు దగ్గరయ్యే క్రమంలో భారత్‌తో కయ్యానికి తెరతీసిన మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జుకు దేశీయంగానూ వ్యతిరేకత ఎదురవుతోంది. భారత్‌తో వివాదం మాల్దీవుల అభివృద్ధికే చేటు చేస్తుందంటూ అక్కడి ప్రతిపక్షాలు ఆయన్ను హెచ్చరించాయి. మాల్దీవుల అభివృద్ధిలో సుదీర్ఘ భాగస్వామ్యం ఉన్న మిత్రులను దూరం చేసుకోవడం దేశానికే హానికరం అంటూ ‘మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ, ది డెమోక్రాట్స్’ అక్కడి ప్రభుత్వాన్ని హెచ్చరించాయి. భారత్-మాల్దీవుల మధ్య దౌత్యపరమైన విభేదాలు నెలకొన్న క్రమంలో మాల్దీవుల నుంచి వైదొలగాలని కేంద్ర ప్రభుత్వం రక్షణ సిబ్బందికి ఇంకా చెప్పలేదని భారత నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్.హరికుమార్ వెల్లడించారు. భారత్‌కు చెందిన దాదాపు 70 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం అక్కడ ఉంటోంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలను చూస్తోంది. భారత యుద్ధ నౌకలు మాల్దీవుల ప్రత్యేక ఆర్థిక జోన్‌లో గస్తీకి సహకరిస్తున్నాయి.

# ఆ మూడు సంక్షోభాలు

## జల రవాణాకు ముప్పు: ఐరాస వాణిజ్య విభాగం



ప్రపంచ వాణిజ్యాన్ని మూడు ప్రధాన సమస్యలు ఇబ్బంది పెడుతున్నాయని ఐరాస కాన్ఫరెన్స్ ఆన్ ట్రేడ్ అండ్ డెవలప్‌మెంట్ (యూఎన్‌సీటీఏడీ) పేర్కొంది. ఆ సంస్థకు చెందిన లాజిస్టిక్స్ విభాగాధిపతి జాన్ హాఫ్‌మన్ మాట్లాడుతూ ఎర్ర సముద్రంలో దాడులు, ఉక్రెయిన్ యుద్ధం, పనామా కాల్వలో నీటి మట్టం తగ్గడం వాణిజ్యానికి సమస్యలుగా మారాయని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా సరకు రవాణా 80 శాతం నౌకల ద్వారానే జరుగుతుందన్నారు. నవంబర్‌లో యెమెన్ భూభాగం నుంచి నౌకలపై దాడులు మొదలయ్యాక షిప్పింగ్, ఇంధనం, ఆహార ధరలు ప్రభావితం అయ్యాయని చెప్పారు. ఫలితంగా ప్రపంచంలోని దిగ్గజ షిప్పింగ్ కంపెనీలు సూయజ్ కాల్వ మార్గాన్ని వాడటం తాత్కాలికంగా నిలిపివేశాయన్నారు. అంతర్జాతీయ వర్తకంలో 12-15 శాతం ఈ మార్గంలోనే జరుగుతుందని.. గత రెండు నెలల్లో అది 42 శాతం తగ్గిపోయిందన్నారు. ప్రపంచంలోని ఇతర వాణిజ్య మార్గాల్లో సమస్యలు తలెత్తిన సమయంలోనే హౌతీల దాడులు మొదలయ్యాయని హాఫ్‌మన్ వివరించారు. దాదాపు రెండేళ్ల నుంచి జరుగుతున్న రష్యా- ఉక్రెయిన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయ చమురు, ఆహార ధాన్యాల ఎగుమతి మార్గాల్లో భారీ మార్పులు చోటు చేసుకున్నాయని చెప్పారు. ఇవి షిప్పింగ్ కంపెనీల సమస్యలను రెట్టింపు చేసినట్లు వెల్లడించారు. మరోవైపు కరవు కారణంగా పనామా కాల్వలో నీటి మట్టం గత కొన్నేళ్లలో ఎన్నడూ లేనంతగా తగ్గిందని చెప్పారు. గతేడాది డిసెంబర్‌తో పోల్చుకుంటే నౌకల ట్రాఫిక్ ఈ మార్గంలో 36 శాతం తగ్గిందని.. ఇక గత రెండేళ్లతో పోల్చుకుంటే ఇది 62 శాతం వరకు పడిపోయిందని తెలిపారు. ముఖ్యంగా ఐరోపా నుంచి వచ్చే ధాన్యం, ఇతర కీలక వస్తువుల రవాణాకు ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు ఇబ్బందికరంగా మారాయని హాఫ్‌మన్ వెల్లడించారు. 300 కంటైనర్ నౌకలు.. సూయజ్ కాల్వ మార్గానికి ప్రత్యామ్నాయాన్ని ఎంచుకొన్నాయని చెప్పారు. ప్రపంచంలోని మొత్తం కంటైనర్లలో ఇవి 20 శాతానికి సమానమని పేర్కొన్నారు. ఇక డిసెంబర్ నుంచి షిప్పింగ్ ధరల స్పాట్ రేట్లు షాంఘైలో 122, ఐరోపాలో 256 శాతం పెరిగినట్లు తెలిపారు.


# మీటింగ్స్‌లో సమోసా తినడంపై బ్యాన్!..

## కొత్త సర్క్యులర్ జారీ చేసిన ప్రభుత్వం



సాధారణంగా ప్రభుత్వ కార్యాలయాల్లో లేదా సమావేశాలు జరిగేటప్పుడు..అల్పాహారంగా సమోసాలు, కచోరీ లేదా పకోడీ లేదా జిలేబీ వంటి వాటిని పెడుతుంటారు. సమావేశంలో పాల్గొన్నవాళ్లు హాయిగా వీటిని తింటూ పని చేస్తుంటారు లేదా ప్రజా సమస్యలపై చర్చిస్తుంటారు. ఒక్కోసారి ఈ అల్పాహారాలకే ప్రభుత్వాలు వందల, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంటాయి కూడా. అయితే ప్రభుత్వ సమావేశాల్లో అందించే అల్పాహారంపై రాజస్తాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ సమావేశాల్లో లభించే చిరుతిళ్ల మెనూని భజన్ లాల్ ప్రభుత్వం మార్చింది. ఇందుకోసం శాఖాపరమైన సర్క్యులర్ జారీ చేయగా అది ఇప్పుడు వైరల్ అవుతోంది. సోషల్ మీడియాలో ఈ కొత్త మెనూ చర్చనీయాంశమైంది. వేయించిన ఆహార పదార్థాల వల్ల ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్యం దెబ్బతింటోంది. ఈ కారణంగా మెనూ మార్చబడింది. ఇప్పుడు కాల్చిన శనగలు, కాల్చిన వేరుశెనగలు, మఖానా, బహుళ ధాన్యాల డైజెస్టివ్ బిస్కెట్లు సమావేశాలలో అందించబడతాయి. ఉద్యోగుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ మెనూ రూపొందించబడింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. మీటింగ్‌లో బ్రేక్‌ఫాస్ట్ మెనూ మాత్రమే కాదు తాగునీటికి సంబంధించి కొత్త మార్గదర్శకాలు కూడా వచ్చాయి. ఇప్పుడు ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు అందించబడదు. ఉద్యోగులు, అధికారులకు గాజు గ్లాసులు, బాటిళ్లలో నీటిని అందజేస్తా మన్నారు. ఈ మార్పులు ఇప్పుడు సచివాలయ సమావేశాల్లో కనిపించనున్నాయి. దీనికి సంబంధించి జనవరి 23వ తేదీన ఉత్తర్వులు జారీ అయ్యాయి.


# పాక్ ఎన్నికల జోలికి వెళ్లబోమన్న తాలిబన్లు



ఇస్లామాబాద్, లాహోర్: పాకిస్థాన్‌లో సాధారణ ఎన్నికలు ఫిబ్రవరి 8వ తేదీన జరగనున్న నేపథ్యంలో ఉగ్రవాద సంస్థ తెహ్రీక్ ఏ తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) కీలక ప్రకటన చేసింది. ఎన్నికల ర్యాలీల జోలికి తాము వెళ్లబోమని ప్రతిజ్ఞ చేసిన ఈ సంస్థ ఎన్నికలతో, పార్టీలతో తమకు సంబంధం లేదని ప్రకటించింది. ఇతర ఉగ్రవాద సంస్థల నుంచి ఇటువంటి హామీ లభించలేదు. పాక్‌లో గతంలో జరిగిన కొన్ని ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. రెండుసార్లు ప్రధానిగా పనిచేసిన బేనజీర్ భుట్టో 2007లో రావల్పిండి ఎన్నికల ర్యాలీలో ప్రసంగించిన అనంతరం జరిగిన బాంబు దాడిలో దుర్మరణం చెందారు. పాక్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ అధికారంలో ఉండగా అమెరికాతో సంబంధాలు కొనసాగించమనే ఆయన కేబినెట్‌కు తాను చెప్పినట్లు ఆ దేశ విదేశీ వ్యవహారాల మాజీ కార్యదర్శి సొహైల్ మహమూద్ తెలిపారు. వాషింగ్టన్‌లోని తమ రాయబార కార్యాలయ దౌత్యపరమైన సంభాషణలు బహిర్గతం చేస్తే అమెరికాతో సంబంధాలు దెబ్బతింటాయని హెచ్చరించానన్నారు. ఇమ్రాన్‌ఖాన్‌తోపాటు పాక్ మాజీ విదేశీ వ్యవహారాల మంత్రి షా మహమూద్ ఖురేషీ ప్రమేయం ఉన్న సైఫర్ (సంకేతాల భాష) కేసు విచారణ సందర్భంగా మహమూద్ ఈ మేరకు వాంగ్మూలం ఇచ్చారు. లండన్‌లో నాలుగేళ్లు స్వయం ప్రకటిత ప్రవాసంలో ఉండిపోయిన తన తండ్రిని సైన్యమే స్వదేశానికి తిరిగి తీసుకొచ్చిందని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ కుమార్తె మరియం నవాజ్ స్పష్టం చేశారు. తద్వారా మూడుసార్లు పాక్ ప్రధానిగా పనిచేసిన షరీఫ్‌కు సైన్యం అండదండలున్నాయన్న ప్రతిపక్షాల విమర్శలను ఆమె ధ్రువీకరించినట్లు అయింది. షరీఫ్ సారథ్యంలోని పీఎంఎల్-ఎన్ పార్టీ బహిరంగ సభ బుధవారం లాహోర్ సమీపంలోని నంకానా సాహిబ్‌లో జరిగింది. సభా వేదికపై నుంచి మరియం ఈ వ్యాఖ్యలు చేసేటప్పుడు నవాజ్ షరీఫ్ అక్కడే ఉన్నప్పటికీ ఆయన ఈ విషయంపై ఏమీ మాట్లాడలేదు.

## ఇరాన్‌కు చైనా హెచ్చరిక..


# హౌతీల విషయంలో అసహనం..!



**న్యూఢిల్లీ :** యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారులు కొంతకాలంగా నౌకలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారు. ఎర్రసముదంలో ఈ దాడుల్ని నిలువరించాలని ఇరాన్‌ను చైనా హెచ్చరించింది. ఈ మేరకు ఇరాన్ వర్గాలు మీడియాకు వెల్లడించాయి. ‘చైనా ప్రయోజనాలకు ఏవిధంగానైనా హాని కలిగితే.. ఆ ప్రభావం టెహ్రాన్‌తో ఉన్న వ్యాపార సంబంధాలపై పడుతుంది. అందుకే సంయమనం పాటించాలని హౌతీలకు చెప్పండి’ అని డ్రాగన్ చెప్పినట్లు పేర్కొన్నాయి. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతోన్న వేళ.. నౌకలపై వరుస దాడులు చోటుచేసుకుంటున్నాయి. ఇజ్రాయెల్‌కు వెళ్లే, అక్కడి నుంచి వచ్చే నౌకలు, లేదా ఇజ్రాయెల్‌తో సంబంధమున్న నౌకలను తాము లక్ష్యంగా చేసుకుంటున్నట్లు హౌతీ రెబల్స్ ప్రకటించిన సంగతి తెలిసిందే. భారత్‌కు వస్తున్న ఓ నౌకను హైజాక్ చేయడంతో పాటు.. భారత్‌లో తయారైన జెట్ ఇంధనాన్ని తీసుకెళ్తోన్న ఆర్డ్‌మోర్ అనే నౌకపైనా దాడికి యత్నించారు. పశ్చిమాసియా, ఐరోపా మధ్య ఉన్న కీలక వాణిజ్య మార్గంలో ఎర్ర సముద్రం ఉంది. అంతర్జాతీయ సాగర వాణిజ్యంలో 12 శాతం ఈ మార్గం ద్వారానే సాగుతుంది. చమురు, సహజవాయువు, ఆహార ధాన్యాల నుంచి బొమ్మలు, ఎలక్ట్రానిక్ వస్తువుల వరకూ అనేకం రవాణా అవుతుంటాయి. ఎర్ర సముద్రంలో ఉద్రిక్తతలు తారస్థాయికి చేరడంతో అంతర్జాతీయ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతోంది. ఫలితంగా ప్రపంచంలోని అతిపెద్ద షిప్పింగ్ కంపెనీలు ఈ మార్గాన్ని వీడుతున్నాయి. ఈ సమయంలో చైనా నుంచి హెచ్చరిక వచ్చింది. టెహ్రాన్‌తో తమ సంబంధాలు ఎలా ప్రభావితమవుతాయనే దానిపై చైనా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని ఇరాన్ వర్గాలు తెలిపాయి. దశాబ్ద కాలంగా ఆ దేశానికి డ్రాగన్ అతిపెద్ద భాగస్వామిగా ఉంది. గత ఏడాది ఆ దేశ ముడి చమురు ఎగుమతుల్లో 90 శాతానికిపైగా చైనానే కొనుగోలు చేసింది.

## వినాశకర పురాతన వైరస్‌ల

# విజృంభణ.. పొంచివున్న ఉపద్రవం..?



పురావస్తు శాస్త్రవేత్తల తవ్వకాల్లో నిధులు, లంకెబిందెలు లాంటివి బయటపడటం మనం చూశాం. నిధులు దొరికితే మంచిదే.. కానీ అదే ప్రాణాంతకమైన వైరస్‌లు బయటపడితే.. అవును.. అలాంటి ఉపద్రవమే ముంచుకు రావొచ్చని జీవశాస్త్రవేత్తలు మానవాళిని హెచ్చరిస్తున్నారు. 48,500 సంవత్సరాలపాటు ఆర్కిటిక్ ఖండంలో మంచు ఫలకాల కింద కూరుకుపోయిన వినాశకర వైరస్‌లు బయటపడుతున్నాయని శాస్త్రవేత్తలు వెల్లడించారు. పర్యావరణ మార్పులు, భూతాపం కారణంగా మంచు కరిగి ఈ భయంకర వైరస్‌లు బయటికొస్తున్నాయని శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఇన్ని వేల సంవత్సరాలు గడిచినా ఆ వైరస్‌లకు ఇప్పటికీ ఇంకొక జీవికి సోకే సంక్రమణ శక్తులు ఉండొచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. రష్యాలోని సైబీరియా ప్రాంతంలో యకూచి అలాస్ సరస్సులో తవ్వితీసిన నమూనాల్లో పురాతన వ్యాధికారక వైరస్‌లను ఇటీవల జీవశాస్త్రవేత్తల బృందం కనుగొంది. వాటిలో కొన్ని రకాల జాంబీ వైరస్‌లుగా వర్గీకరించారు. నిద్రాణ స్థితిలో ఉన్నప్పటికీ ఇవి మానవాళికి, సంక్రమించే ప్రమాదం ఉందా అనే కోణంలో పరీక్షిస్తున్నట్లు ఎయిక్స్-మార్సెల్లీ విశ్వవిద్యాలయంలో జన్యు శాస్త్రవేత్త జీన్ మైఖేల్ క్లావెరీ చెప్పారు. ఆర్కిటిక్ ఖండం ఉపరితలంలో 20 శాతం భూభాగం శాశ్వతంగా మంచుతో కప్పబడి ఉంది. అత్యంత చల్లని, ఆక్సిజన్‌రహిత, ఘనీభవించిన ఈ ప్రదేశంలో పెరుగును పడేస్తే 50 వేల సంవత్సరాలౌనా అది పాడవదని, దాన్ని అలాగే తినేయవచ్చని అని క్లావెరీ అన్నారు. ఈ మంచు ఫలకాల కింది వైరస్‌లు బయటికొచ్చి వ్యాప్తి చెందితే ఎలాంటి రోగాలొస్తాయో ఇప్పుడే చెప్పలేమని, 2014లో సైబీరియాలో తాము ఇదే తరహా వైరస్‌లను పరీక్షించగా వాటికి ఏకకణ జీవులకు సోకే సామర్థ్యం ఉందని తేలినట్లు నెదర్లాండ్స్‌లోని రోటెర్డామ్ ఎరాస్‌మస్ మెడికల్ సెంటర్‌లోని వైరాలజీ శాస్త్రవేత్త మేరియాన్ కూప్‌మెన్స్ పేర్కొన్నారు. వాటిలో కొన్ని రకాల జాంబీ వైరస్‌లుగా వర్గీకరించారు. నిద్రాణ స్థితిలో ఉన్నప్పటికీ ఇవి మానవాళికి, సంక్రమించే ప్రమాదం ఉందా అనే కోణంలో పరీక్షిస్తున్నట్లు ఎయిక్స్-మార్సెల్లీ విశ్వవిద్యాలయంలో జన్యు శాస్త్రవేత్త జీన్ మైఖేల్ క్లావెరీ చెప్పారు. ఆర్కిటిక్ ఖండం ఉపరితలంలో 20 శాతం భూభాగం శాశ్వతంగా మంచుతో కప్పబడి ఉంది. అత్యంత చల్లని, ఆక్సిజన్‌రహిత, ఘనీభవించిన ఈ ప్రదేశంలో పెరుగును పడేస్తే 50 వేల సంవత్సరాలౌనా 2015లోనూ ఇదే తరహా పరీక్షలు చేయగా ల్యాబ్‌లో అభివృద్ధిచేసిన జీవులకూ ఈ వైరస్‌లు సోకినట్టు వివరించారు. ఆర్కిటిక్ ప్రాంతంలో మానవసంచారం పెరగనంతకాలం వీటితో ప్రమాదం ఉండదని, శతాబ్దాల క్రితం లక్షలాది మందిని పొట్టనబెట్టుకున్న పురాతన పోలియో వ్యాధికారక వైరస్‌లకు ఇప్పటికీ ఆ సంక్రమణ శక్తి ఉండవచ్చన్నారు. మనుషుల రాకపోకలతో అంటువ్యాధులను వ్యాపింపజేసే వైరస్‌లు ఆర్కిటిక్ ప్రాంతం దాకా వ్యాపిస్తే అవి, ఇవీ అన్ని కలసి కొత్తరకం ఊహించని వ్యాధుల వ్యాప్తికి కారణమవుతాయని వేరియాన్ కూప్‌మెన్స్ విశ్లేషించారు.

## భద్రతామండలిలో భారత్‌కు

# శాశ్వత సభ్యత్వ లేమి అసంబద్ధం: మస్క్



న్యూయార్క్: ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)లో భారత్‌కు శాశ్వత సభ్యత్వం లేకపోవడంపై స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ తీవ్రంగా స్పందించారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారత్‌కు చోటు లేకపోవడం ‘అసంబద్ధం’ అని వ్యాఖ్యానించారు. యూఎన్ఎస్‌సీలో ఏ ఒక్క ఆఫ్రికా దేశానికీ శాశ్వత సభ్యత్వం లేకపోవడంపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్ ‘ఎక్స్’లో ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థలు నేటి ప్రపంచాన్ని ప్రతిబింబించాలి తప్పితే 80 ఏళ్ల క్రితాన్ని కాదని పేర్కొన్నారు. గుటెరెస్ పోస్టుకు అమెరికాకు చెందిన ఇజ్రాయెలీ పెట్టుబడిదారు మైఖేల్ ఐసెన్‌బెర్గ్ స్పందిస్తూ ‘మరి భారత్ సంగతేంటని?’ ప్రశ్నించారు. ఈ చర్చలో జోక్యం చేసుకున్న మస్క్ ఐరాస నిర్మాణం సరిగా లేదని, అత్యధిక జనాభా కలిగిన భారత్‌కు అందులో శాశ్వత సభ్యత్వం లేకపోవడం ‘అసంబద్ధం’ అని పేర్కొన్నారు. దీనిని సంస్కరించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. శక్తిమంతమైన దేశాలు తమ స్థానాలను వదులుకోకపోవడమే ఈ పరిస్థితికి కారణమని విమర్శించారు.

# ఈకామర్స్ దిగ్గజం కొలువుల కోత :

# 1000 మందిపై ఈబే వేటు




ఈ ఏడాది ఆరంభంలోనే గూగుల్, అమెజాన్, మెటా సహా పలు టెక్ దిగ్గజాలు కొలువుల కోతకు తెగబడగా లేటెస్ట్‌గా ఈ-కామర్స్ దిగ్గజం ఈబే 1000 మంది ఉద్యోగులపై వేటు వేయనుంది. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా ఏకంగా ఉద్యోగుల్లో 9 శాతం మందిని సాగనంపాలని నిర్ణయించింది.

గత త్రైమాసంలో భారీ లాభాలను ఆర్జించిన ఈబే ఉద్యోగుల తొలగింపునకు పాల్పడటం హాట్ టాపిక్‌గా మారింది. కంపెనీలో పనిచేసే మొత్తం ఉద్యోగులు, ఖర్చులు తమ వ్యాపార వృద్ధి కంటే అధికంగా ఉన్నాయని, దీంతో ప్రపచంవ్యాప్తంగా కస్టమర్లకు మెరుగైన సేవలు అందించే క్రమంలో సంస్థాగత మార్పులు చేపట్టామని ఉద్యోగులకు పంపిన లేఖలో ఈబే సీఈవో జేమీ లనోన్ పేర్కొన్నారు. కరోనా మహమ్మారి అనంతరం పలు కంపెనీలు ఓవర్‌హై రింగ్‌కు దిగడంతోనే ప్రస్తుతం టెక్ పరిశ్రమ ఉద్యోగుల సంఖ్యను కుదించే క్రమంలో లేఆఫ్స్‌కు తెగబడుతున్నాయి.

# ఐసీజే ఆదేశిస్తే కాల్పుల విరమణకు కట్టుబడతాం: హమాస్



ద హేగ్: ఐరాస అత్యున్నత న్యాయస్థానం ఆదేశిస్తే ఇజ్రాయెల్‌తో యుద్ధంలో కాల్పుల విరమణకు కట్టుబడి ఉంటామని హమాస్ ప్రకటించింది. అయితే, ఇజ్రాయెల్ సైతం దాన్ని అమలు చేయాలని షరతు విధించింది. ఇజ్రాయెల్ జైళ్లలో ఉన్న పాలస్తీనీయులను విడుదల చేస్తే.. తమ వద్ద ఉన్న బందీలనూ విడిచిపెడతామని చెప్పింది. గాజా స్ట్రిప్‌పై కొనసాగుతున్న ఇజ్రాయెల్ దిగ్బంధనానికి ముగింపు పలకాలని కోరింది. ఈ భూభాగంలోకి మానవతా సహాయం, పునర్నిర్మాణ సామగ్రిని అనుమతించాలని విన్నవించింది. గాజాలో ఇజ్రాయెల్ మానవ హననానికి (యుద్ధ నేరం) పాల్పడుతోందంటూ దక్షిణాఫ్రికా చేసిన ఫిర్యాదుపై విచారణ జరిపిన ఐసీజే శుక్రవారం తీర్పు వెలువరించనుంది. అయితే ఈ కేసు తేలడానికి ఏళ్లు పట్టే అవకాశమున్నందున కనీసం ఇజ్రాయెల్ దాడులను వెంటనే ఆపేలా ఆదేశాలివ్వాలని దక్షిణాఫ్రికా కోరుతోంది. గాజాలో హమాస్‌పై ఇజ్రాయెల్ సైనిక చర్య భారీ ప్రాణ నష్టానికి దారి తీస్తోందని, దానిని ఆపేందుకు మధ్యంతర ఉత్తర్వులైనా ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. ఐక్యరాజ్య సమితిని, అంతర్జాతీయ సంస్థలను ఇజ్రాయెల్ పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు.

# ఆ అభిప్రాయాన్ని మార్చుకోవాలి



'సున్నితంగా ఉండే పాత్రలు, బెదురుచూపులు, తడబడే మాటలు, చేతినిండా పనులతో సినిమాల్లో చూపించే కథానాయికలు ఛాన్స్ వస్తే కళ్లుచెదిరే యాక్షన్ సన్నివేశాలతోనూ అదరగొడతారు. మహిళలు కొన్ని పాత్రలకు మాత్రమే పరిమితం అన్న అభిప్రాయాన్ని మార్చుకోవాలి, మార్చే అవసరం కూడా ఉంది' అని అంటోంది బాలీవుడ్ భామ దీపికా పదుకొణె. గతేడాది 'పఠాన్', 'జవాన్' సినిమాల్లో తన యాక్షన్ సీక్వెన్స్‌తో ఆకట్టుకున్న ఈమె ఇటీవలే 'ఫైటర్'తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తాజాగా ఆ చిత్రం విడుదలై మంచి స్పందనని సొంతం చేసుకుంటుంది. ఈ సందర్భంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న దీపిక హీరో ప్రాధాన్య కథలలోనూ కీలక పాత్ర పోషించడం గురించి మాట్లాడుతూ...'చిత్రాల్లో కథానాయికలను చూపించే విషయంపై నా ఆలోచనా విధానం పూర్తి భిన్నంగా ఉంటుంది. హీరోలు ప్రధాన పాత్రల్లో నటించినా నాయికా ప్రాధాన్యం ఉండే చిత్రాలనే ఎంచుకుంటాను. హీరోలుగా కథానాయికలు యాక్షన్ సన్నివేశాలు చేయగలుగుతారు. సున్నితమైన పాత్రలకు మాత్రమే నాయికలు పరిమితం అన్న అభిప్రాయం మారాలి' అంటూ తెలిపింది. ఇన్ని భారీ బడ్జెట్ సినిమాల తర్వాత మళ్లీ 'ఛపాక్', 'గెహ్రాహియా' లాంటి చిత్రాల్లో నటించే అవకాశం వస్తే నటిస్తారా? అని అడిగిన ప్రశ్నకు..'బడ్జెట్ ఎంత అనేది కాదు, ప్రేక్షకులకు కథ ఎంత చేరువవుతుందనేదే ముఖ్యం. అలాంటి సినిమాల్లో నటించే సమయం వస్తే తప్పక నటిస్తా' అంటూ బదులిచ్చింది దీపిక.

# డబుల్ ఇస్మార్ట్‌లో ఒక్క సీన్ కోసం పూరీ జగన్నాథ్ అంత ఖర్చు చేస్తున్నాడా..?

టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని పూరీ జగన్నాథ్ కాంబోలో వస్తున్న ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ ప్రాజెక్ట్ డబుల్ ఇస్మార్ట్ పూరీ అండ్ రామ్ టీం ఏదో ఒక వార్తను అందరితో షేర్ చేసుకుంటూ మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా డబుల్ ఇస్మార్ట్ షూటింగ్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. పూరీ అండ్ టీం ప్రస్తుతం ముంబైలో డబుల్ ఇస్మార్ట్ క్లైమాక్స్ ఫైట్ సీన్‌ను షూట్ చేస్తున్నారట. అంతేకాదు ఈ ఫైట్ సీన్ కోసం పూరీ జగన్నాథ్ పెడుతున్న ఖర్చు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. కేవలం క్లైమాక్స్ ఫైట్ సీన్ కోసం రూ.7 కోట్లు పెడుతున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త హల్ చల్ చేస్తోంది. తాజా టాక్ ప్రకారం సంజయ్ దత్, రామ్‌పై ఈ సన్నివేశం ఉండబోతుందట. ఇదే నిజమైతే ఫైట్ సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందనంలో ఎలాంటి సందేహం లేనట్టేనని అర్థమవుతోంది. లైగర్ సినిమాతో భారీ డిజాస్టర్‌ను మూటగట్టుకున్నాడు పూరీ జగన్నాథ్. ఈ సారి డబుల్ ఇస్మార్ట్‌తో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టాలని కసిగా ఎదురుచూస్తున్నాడని సమాచారం. డబుల్ ఇస్మార్ట్ ఆల్బమ్‌కు సంబంధించి అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చింది రామ్ టీం. ఈ మూవీ ఆడియో రైట్స్‌ను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకున్నట్టు ఇప్పటికే తెలియజేశారు మేకర్స్. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ నుంచి రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని గన్స్ మధ్య స్టైలిష్‌గా ఉన్న డబుల్ ఇస్మార్ట్ లుక్ ఒకటి లాంఛ్ చేయగా.. ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. డబుల్



ఇస్మార్ట్‌లో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మణిశర్మ సీక్వెల్‌కు అదిరిపోయే ఆల్బమ్ రెడీ చేస్తున్నాడట. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో మార్చి 8న గ్రాండ్ విడుదల చేస్తున్నారు. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ శక్తిమంతమైన త్రిశూలం.. బ్యాక్ డ్రాప్‌లో మంటలు కనిపిస్తున్న స్టిల్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది.

# అందుకు గర్వపడుతున్నా.. తెలుగు పరిశ్రమ ఆ లోటును తీర్చింది: మృణాల్ ఠాకూర్



'సీతారామం' చిత్రంతో తెలుగులో అరంగేట్రం చేసి యువతరం హృదయాలను దోచుకుంది మరాఠీ భామ మృణాల్ ఠాకూర్. తెలుగులో ఎంట్రీకి ముందే కొన్ని హిందీ, మరాఠీ సినిమాల్లో నటించినా.. 'సీతారామం' చిత్రమే ఈ అమ్మడి కెరీర్‌కు బ్రేక్‌నిచ్చింది. గత ఏడాది ఆమె నటించిన 'హాయ్ నాన్న' హృద్యమైన కుటుంబ కథగా ప్రేక్షకుల్ని మెప్పించింది. ఈ సినిమా విజయానందాన్ని ఆస్వాదిస్తున్న ఈ భామ తెలుగు చిత్రసీమపై ప్రశంసలు కురిపించింది. బాలీవుడ్‌లో తనకు రొమాంటిక్ చిత్రాల్లో నటించే అవకాశం రాలేదని, తెలుగులో మాత్రం మనసుకు హత్తుకునే ప్రేమకథా చిత్రాల్లో భాగమయ్యానని ఆనందం వ్యక్తం చేసింది. తెలుగు ప్రేక్షకులు తనను క్వీన్ ఆఫ్ రొమాన్స్ అని పిలుస్తున్నారని, అందుకు చాలా గర్వపడుతున్నానని మృణాల్ ఠాకూర్ పేర్కొంది. 'బాలీవుడ్‌లో ఎన్నో అద్భుతమైన లవ్ స్టోరీస్ వచ్చాయి. ఆ సినిమాలు చూస్తూ పెరిగాను. దురదృష్టం కొద్దీ ఆ జోనర్‌లో హిందీ సినిమాలు చేయలేదు. ఆ లోటును తెలుగు పరిశ్రమ తీర్చింది' అని చెప్పుకొచ్చింది మృణాల్ ఠాకూర్. ప్రస్తుతం ఈ భామ విజయ్ దేవరకొండ సరసన 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నది.

# త్రివిక్రమ్ నెక్స్ట్ సినిమా ఏంటి.. లైన్‌లో ఆ ముగ్గురూ



ఓ చేస్తున్నపుడే నెక్స్ట్ ను కూడా లైన్‌లో పెట్టుకోవడం త్రివిక్రమ్ స్టైల్. ప్రతీసారి ఇదే చేస్తుంటారు గురూజీ. ఈ సారి కూడా ఇదే చేసారు. కాకపోతే ఈ సారి ప్లాన్స్ మారేలా కనిపిస్తున్నాయి. మరి ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ నెక్స్ట్ ఏంటి..? ఏ హీరోతో ఉండబోతుంది..? అల్లు అర్జున్ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలు కానుంది..? సంక్రాంతికి గుంటూరు కారంతో వచ్చారు గురూజీ. మహేష్ బాబు హీరోగా నటించిన ఈ చిత్రం 200 కోట్ల క్లబ్‌లో చేరింది. ఓ చేస్తున్నపుడే నెక్స్ట్ ను కూడా లైన్‌లో పెట్టుకోవడం త్రివిక్రమ్ స్టైల్. ప్రతీసారి ఇదే చేస్తుంటారు గురూజీ. ఈ సారి కూడా ఇదే చేసారు. కాకపోతే ఈ సారి ప్లాన్స్ మారేలా కనిపిస్తున్నాయి. మరి ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ నెక్స్ట్ ఏంటి..? ఏ హీరోతో ఉండబోతుంది..? అల్లు అర్జున్ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలు కానుంది..? సంక్రాంతికి గుంటూరు కారంతో వచ్చారు గురూజీ. మహేష్ బాబు హీరోగా నటించిన ఈ చిత్రం 200 కోట్ల క్లబ్‌లో చేరింది. ఈ తర్వాత రాజమౌళితో ప్రాజెక్ట్ కోసం రెడీ అవుతున్నారు సూపర్ స్టార్. కానీ త్రివిక్రమ్ మాత్రం నెక్స్ట్ పై కన్ఫ్యూజన్ క్రియేట్ చేస్తున్నారు.

## గ్రాండ్ విటారాను దాటేసిన

# ఫ్రాంక్స్.. కేవలం పది నెలల్లో..!

కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందునా స్పేసియస్‌గా, హాయిగా ప్రయాణం చేయడానికి వీలుగా ఉండే ఎస్‌యూవీ కార్లకు దేశీయ మార్కెట్లో గిరాకీ పెరిగింది. ఈ నేపథ్యంలో కార్ల తయారీ కంపెనీలు ఎస్‌యూవీల తయారీపైనే ఎక్కువగా ఫోకస్ చేస్తున్నాయి. ఆ జాబితాలో మారుతి సుజుకి మొదటి వరుసలో నిలుస్తుంది. గతేడాది ఏప్రిల్‌లో భారత్ మార్కెట్లో ఆవిష్కరించిన మారుతి సుజుకి సబ్-4 మీటర్ కంపాక్ట్ ఎస్‌యూవీ కారు ఫ్రాంక్స్ కొత్త రికార్డు నెలకొల్పింది. కేవలం 10 నెలల్లోనే లక్ష యూనిట్లు విక్రయించిన సంస్థగా నిలిచింది. అంతకుముందు 12 నెలల్లో లక్ష యూనిట్లు విక్రయించిన మారుతి గ్రాండ్ విటారా రికార్డును కూడా బ్రేక్ చేసింది. మారుతి ఫ్రాంక్స్ 1.2- లీటర్ల డ్యుయల్ జెట్ డ్యుయల్ వీవీటీ పెట్రోల్ (89.73 పీఎస్ విద్యుత్, 113 ఎన్ఎం టార్క్), 1.0 లీటర్ల టర్బో బూస్టర్ జెట్ పెట్రోల్ (100.06 పీఎస్ విద్యుత్, 147.6 ఎన్ఎం టార్క్) ఇంజిన్లతో వస్తున్నది. 1.2 లీటర్ల యూనిట్ 5-స్పీడ్ ఎంటీ, 5-స్పీడ్ ఏఎంటీ, 1.0 లీటర్ల యూనిట్ 5-స్పీడ్ ఎంటీ/ 6-స్పీడ్ ఏటీ ఆప్షన్లలో లభిస్తుంది. సీఎన్జీ వర్షన్ 1.2 లీటర్ల డ్యుయల్ జెట్ డ్యుయల్ వీవీటీ పెట్రోల్ (77.5 పీఎస్ 98.5 ఎన్ఎం టార్క్) విత్ 5-స్పీడ్ ఎంటీ ఆప్షన్‌తో అందుబాటులో ఉంది. ఫ్రాంక్స్ కార్ల మొత్తం సేల్స్ లో ఆటోమేటిక్




వర్షన్ సేల్స్ 24 శాతం. ఈ కార్ల ధరలు రూ.7.46 లక్షల నుంచి రూ.13.13 లక్షల మధ్య (ఎక్స్ షోరూమ్) పలుకుతున్నాయి. 2022లో ఎస్‌యూవీల విక్రయాలు 10.4 శాతం ఉంటే, గతేడాది 19.7 శాతానికి పెరిగిందని మారుతి సుజుకి సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (మార్కెటింగ్ అండ్ సేల్స్) శశాంక్ శ్రీవాత్సవ చెప్పారు. దీనికి కారణం మారుతి ఫ్రాంక్స్ అని పేర్కొన్నారు. ఏడాదిలోనే ఎస్‌యూవీ సేల్స్ రెట్టింపుకు పైగా నమోదు అయ్యాయని చెప్పారు.

## మూడు కొత్త కలర్ ఆప్షన్లలో

# టాటా టియాగో, టైగోర్.. ఇవీ డిటైల్స్..!

ప్రముఖ కార్ల తయారీ సంస్థ టాటా మోటార్స్ భారత్ మార్కెట్లోకి టాటా టియాగో, టాటా టియాగో ఎన్ఆర్జీ, టాటా టైగోర్ మోడల్ కార్లు కొత్త కలర్ ఆప్షన్లలో రానున్నాయి. మరోవైపు టాటా టియాగో, టాటా టైగర్ - సీఎన్జీ పవర్ ట్రైన్ వేరియంట్లలో ఆటోమేటిక్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. వీటి కొనుగోలు కోసం కస్టమర్ల నుంచి రూ.21 వేల టోకెన్ మనీ చెల్లిస్తే సరి. సీఎన్జీ ఆటోమేటిక్ ఆప్షన్‌తో టాటా మోటార్స్.. కొత్తగా టియాగో, టైగర్ మోడల్ కార్లు కొత్త (ఎక్స్‌టీరియర్) కలర్స్‌లో ఆవిష్కరించింది. అరిజోనా బ్లూ కలర్ ఆప్షన్ స్థానే టాటా టియాగో మోడల్ కారు టొర్నాడో బ్లూ ఎక్స్‌టీరియర్ షేడ్‌లో వస్తుంది. టొర్నాడో బ్లూ షేడ్ బ్రైటర్‌గా కనిపిస్తుంది. ఎక్స్‌జడ్ం తోపాటు టాప్ హైఎండ్ వేరియంట్లలో డ్యుయల్-టోన్ షేడ్ ఉంటుంది. ఎక్స్‌టీ, ఎక్స్‌టీ సీఎన్జీ, ఎక్స్‌జడ్ఓం, ఎక్స్‌జడ్ ం సీఎన్జీ వేరియంట్ మోడల్ కార్లు టొర్నాడో బ్లూ కలర్ ఆప్షన్‌లో అందుబాటులో ఉంటాయి. టాటా టియాగో ఎన్ఆర్జీ మోడల్ కారు ఫారెస్టా గ్రీన్ కలర్ స్థానే ఎక్స్‌టీరియర్‌గా గ్రాస్‌లాండ్ బీజ్ ఎక్స్‌టీరియర్ పెయింట్ ఆప్షన్‌తో వస్తుంది. మోనోటోన్, డ్యుయల్ టోన్ కలర్ ఆప్షన్లలో ఆఫర్ చేస్తున్నారు. ఎక్స్‌టీ ఎన్ఆర్జీ, ఎక్స్‌టీ ఎన్ఆర్జీ సీఎన్జీ, ఎక్స్‌జడ్ ఎన్ఆర్జీ, ఎక్స్‌జడ్ ఎన్ఆర్జీ సీఎన్జీ వేరియంట్ కార్లు గ్రాస్ లాండ్ బీజ్ కలర్‌లో లభిస్తాయి. టాటా టైగోర్ కారు లైట్ బ్రైన్ హ్యూ స్థానే మీటోర్ బ్రాంజ్ ఎక్స్‌టీరియర్ కలర్ ఆప్షన్‌లో లభిస్తుంది. ఇది మోనోటోన్ స్కీంలో మాత్రమే అందుబాటులో ఉంది. టైగోర్ ఎక్స్‌జడ్, ఎక్స్‌జడ్ సీఎన్జీ, ఎక్స్‌జడ్ం, ఎక్స్‌జడ్ం సీఎన్జీ వేరియంట్లు మాత్రమే మీటోర్ బ్రాంజ్ కలర్‌లో లభిస్తాయి. టాటా టియాతో, టైగోర్ మోడల్ కార్లు 7-అంగుళాల టచ్ స్క్రీన్ సిస్టమ్, సెమీ డిజిటల్ డ్రైవర్స్



డిస్ ప్లే, ఆటోమేటిక్ ఏసీ, 8-స్పీకర్ సౌండ్ సిస్టమ్ వంటి ఫీచర్లు ఉంటాయి. డ్యుయల్ ఫ్రంట్ ఎయిర్ బ్యాగ్స్,¯ పార్కింగ్ కెమెరా, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ వంటి సేఫ్టీ ఫీచర్లు ఉన్నాయి. టాటా టియాగో, టాటా టైగోర్ కార్లు 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ (86 పీఎస్ / 113 ఎన్ఎం) తో వస్తున్నాయి. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ లేదా 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లతో వస్తాయి. సీఎన్జీ వేరియంట్లలోనే ఇదే ఇంజిన్ ఆఫర్ చేస్తున్నారు. కాకపోతే సీఎన్జీ వేరియంట్ ఇంజిన్ గరిష్టంగా 73.5 పీఎస్ విద్యుత్ 95 ఎన్ఎం టార్క్ వెలువరించడంతోపాటు 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్‌లో లభిస్తాయి. త్వరలో 5-స్పీడ్ ఏఎంటీ ట్రాన్స్ మిషన్ ఆప్షన్‌లో టియాగో, టైగోర్ వేరియంట్లు లభిస్తాయి. అదే జరిగితే భారత్ మార్కెట్లో సీఎన్జీ ఆటోమేటిక్ వర్షన్లలో లభించే తొలి కార్లు కానున్నాయి. టియాగో, టైగోర్ సీఎన్జీ వేరియంట్లు ట్విన్ సిలిండర్ టెక్నాలజీతో యూజబుల్ బూట్ స్పేస్ కలిగి ఉంటాయి.

## టెక్ ప్రపంచంలో కల్లోలం..కూలుతున్న కొలువులు :

# 700 మందిపై సేల్స్‌ఫోర్స్ వేటు

ఆర్థిక మందగమనం, వ్యయ నియంత్రణ చర్యలు, పునర్వ్యవస్థీకరణ ప్రణాళిక పేరుతో టెక్ దిగ్గజాలు ఎడాపెడా లేఆఫ్స్‌కు తెగబడుతుండటంతో టెకీల్లో గుబులు రేగుతోంది. అమెజాన్, గూగుల్, మెటా సహా పలు కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తూ లేటెస్ట్ లేఆఫ్స్ బాంబు పేలుస్తున్నాయి.సాఫ్ట్‌వేర్ దిగ్గజం శాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ పెంచడంతో 8000 ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్ధకం కానుంది. రూ. 18,000 కోట్ల పెట్టుబడులతో భవిష్యత్ వృద్ధి కోసం శాప్ డైనమిక్ టెక్ ల్యాండ్‌స్కేప్‌పై వెచ్చించనుంది. శాప్ తదుపరి అధ్యాయంగా ఈ వ్యూహాత్మక మార్పును కంపెనీ సీఈవో క్రిస్టియన్ క్లీన్ పేర్కొన్నారు. ఇక క్లౌడ్ ఆధారిత సాఫ్ట్‌వేర్ కంపెనీ సేల్స్‌ఫోర్స్ 700 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించనుందని వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. సేల్స్‌ఫోర్స్ గత ఏడాదిలోనూ పది శాతం సిబ్బందిపై వేటు వేయడంతో దాదాపు 8000 మంది ఉద్యోగులు తమ కొలువులు కోల్పోయారు. టెక్ పరిశ్రమ పలు సవాళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో ఇతర టెక్ కంపెనీల తరహాలోనే దీర్ఘకాలం నిలదొక్కుకునే వ్యూహంతో సేల్స్‌ఫోర్స్ సైతం సిబ్బంది సంఖ్యను కుదించింది. ఇక టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ లేటెస్ట్ లేఆఫ్స్‌లో భాగంగా గేమింగ్ డివిజన్‌లో 1900 మంది ఉద్యోగులను తొలగించింది. మరోవైపు జర్మనీకి చెందిన సాఫ్ట్‌వేర్ దిగ్గజం శాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై ఫోకస్ పెంచడంతో 8000 ఉద్యోగుల భవితవ్యం ప్రశ్నార్ధకం కానుంది. రూ. 18,000 కోట్ల పెట్టుబడులతో భవిష్యత్




వృద్ధి కోసం శాప్ డైనమిక్ టెక్ ల్యాండ్‌స్కేప్‌పై వెచ్చించనుంది. శాప్ తదుపరి అధ్యాయంగా ఈ వ్యూహాత్మక మార్పును కంపెనీ సీఈవో క్రిస్టియన్ క్లీన్ పేర్కొన్నారు. శాప్‌లో ప్రపంచవ్యాప్తంగా 108000 మంది ఉద్యోగులు పనిచేస్తుండగా కంపెనీ ఏఐ ఫోకస్‌తో పునర్వ్యవస్థీకరణలో దాదాపు 7 శాతం మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. స్వచ్ఛందంగా ఉద్యోగులు వైదొలగడంతో పాటు ఉద్యోగుల నైపుణ్యాల పెంపుకు శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ మార్పులను సాఫీగా చేపట్టాలని శాప్ భావిస్తోంది. లేఆఫ్స్ ముద్ర పడకుండా కొందరు ఉద్యోగులను కంపెనీ నుంచి తప్పుకోవాలని శాప్ కోరనుంది.

## ఫోర్డ్ 'యూ'టర్న్.. ఎండీవర్‌తో

# భారత్ మార్కెట్లోకి రీఎంట్రీ..?!

రెండేండ్ల క్రితం భారత్‌లో కార్ల ఉత్పత్తిని నిలిపేసిన అమెరికా కార్ల తయారీ సంస్థ 'ఫోర్డ్ మోటార్' తన నిర్ణయాన్ని పున: పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. త్వరలో భారత్‌లో కార్ల తయారీ ప్రారంభించడానికి సిద్ధమవుతున్నదని వార్తాకథనాలు వచ్చాయి. రెండేండ్ల క్రితం భారత్‌లో కార్ల ఉత్పత్తి నిలిపేసిన ఫోర్డ్ మోటార్.. చెన్నై సమీప మారైమలై నగర్‌లోని ప్రొడక్షన్ యూనిట్ విక్రయానికి పలు ఆటోమొబైల్ సంస్థలతో సంప్రదింపులు నిర్వహించింది. కానీ, చెన్నై ప్లాంట్ విక్రయించాలన్న ఆలోచన నుంచి ఫోర్డ్ మోటార్ వెనక్కు తగ్గినట్లు తెలిసింది. ఆ ప్లాంట్ విక్రయానికంటే తిరిగి కార్ల ఉత్పత్తి ప్రారంభించడం మేలనే అభిప్రాయానికి వచ్చినట్లు సమాచారం. భారత్‌లో ప్రస్తుతం ఎస్‌యూవీ కార్లకు బోల్డు గిరాకీ ఉంది. రీ ఎంట్రీలో భాగంగా భారత్ మార్కెట్లో తన ప్రీమియం ఎస్‌యూవీ థర్డ్ జనరేషన్ 'ఎండీవర్ ఆవిష్కరించాలని ఫోర్డ్ మోటార్ యోచిస్తున్నట్లు సమాచారం. భారత్ మార్కెట్లో సీబీయూ /సీకేడీ మోడల్ కార్లను విక్రయిస్తుందని భావిస్తున్నారు. గ్లోబల్ మార్కెట్లో విస్తరణకు చెన్నై ప్రొడక్షన్ యూనిట్‌లో ఎలక్ట్రిక్ కార్ల తయారీ ప్రణాళికను ఉపసంహరించుకున్నది. అయితే ఇటీవల ఫోర్డ్ మోటార్ సీఓఓగా



భారత్ సంతతికి చెందిన కుమార్ గల్హోత్రా బాధ్యతలను స్వీకరించడంతో ఆ కంపెనీ భారత్ మార్కెట్లోకి రీ ఎంట్రీ చేయనున్నదన్న చర్చలు, ఊహాగానాలు ప్రారంభం అయ్యాయి. 1996లో భారత్‌లో తన ఎస్కార్ట్ కారుతో కార్ల ఉత్పత్తి, విక్రయాలు ప్రారంభించింది ఫోర్డ్ మోటార్ ఇండియా. అటుపై ఐకాన్, ఫిగో, ఎకో స్పోర్ట్, ఎండీవర్ మోడల్ కార్లను ఆవిష్కరించింది.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**